ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఖపు అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 10 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 50 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 301.03 కోట్లు సీజ్

సీఈవో వికాస్‌రాజ్



# 4న వచ్చేది ఇండియా సర్కారే : రాహుల్

- -పేదల హక్కులను లాక్కోవడమే బీజేపీ పని
- -పదేళ్లలో మోదీ 22 మంది కోసమే పనిచేశారు
- -రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు
- -మేం గెలిచాక పేదలను లక్షాధికారులను చేస్తాం
- -అన్ని పంటలకూ కనీస మద్దతు ధర అందిస్తాం
- -ప్రతి పట్టభద్రుడికీ అప్రెంటిస్‌షిప్.. లక్ష సాయం
- -మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ
- -ఆగస్టు 15 నాటికల్లా 30 లక్షల ఉద్యోగాల భర్తీ
- -కులగణనతో దేశ రాజకీయాలే మారిపోతాయి
- -రేవంత్ బృందం పనితీరు బాగుందని ప్రశంస
- -నర్సాపూర్, సరూర్‌నగర్‌లో జన జాతర సభలు



సంగారెడ్డి, మే 9 (అక్షరం న్యూస్):
"భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు.. పేద ప్రజల గుండె చప్పుడు.. ప్రతి పేదోడి ఆశ, శ్వాస. ఈ ఎన్నికల్లో గెలిస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ, ఆరెస్సెస్ ఇప్పటికే స్పష్టం చేశాయి. రాజ్యాంగాన్ని మార్చడమంటే దేశం ఆత్మపై దాడి చేయడమే" అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్, హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభల్లో ఆయన ప్రసంగించారు. "ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయన్నా, హక్కులు ఉన్నాయన్నా... రాజ్యాంగమే కారణం. దీని కోసమే అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పోరాడారు. సంవత్సరాల పాటు జైలుకెళ్లారు. వారి రక్తాన్ని ధారపోశారు. అలాంటి రాజ్యాంగాన్ని మార్చి వారి త్యాగాలను వృథా చేయాలన్నదే బీజేపీ ఆలోచన. ఇక్కడి నుంచి నేను వారికి స్పష్టం చేయదలచుకున్నా. ప్రపంచంలోని ఏ శక్తి కూడా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను మార్చలేదు. ప్రజల తరఫున మేమందరం ముందుండి రాజ్యాంగాన్ని రక్షిస్తాం" అని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉంచాలా? తొలగించాలా? అనే అంశంపైనే ఇప్పుడు యుద్ధం జరుగుతోందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక 50శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. కేంద్రంలో జూన్ 4న ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, పంద్రాగస్టులోగా కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు.

ఎవరేమన్నా పేదల పక్షానే ఉంటాం

గత పదేళ్లలో 22 మంది బడా పారిశ్రామికవేత్తల కోసమే మోదీ పని చేశారని, వారికి సంబంధించిన రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఈ నిధులతో దేశవ్యాప్తంగా 24ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని నిర్విఘ్నంగా కొనసాగించవచ్చని చెప్పారు. ఇక, తాము అధికారం చేపట్టగానే రైతుల

మిగతా 2లో..



# వికసిత్ కాదు.. విఫల భారత్

### సబ్ కా సత్యనాశ్.. దేశ్ కా సత్యనాశ్
### మోదీ భావోద్వేగాల బ్లాక్‌మెయిల్ ప్రమాదకరం
### 150 హామీల్లో ఒక్కటీ నెరవేర్చని ప్రధాన మంత్రి
### ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప పేదలకు చేసిందేమీ లేదు: కేసీఆర్

కరీంనగర్, మే 9 (అక్షరం న్యూస్):
"పుల్వామా, పాకిస్థాన్ పేరు చెప్పి బ్లాక్‌మెయిల్ చేస్తూ మోదీ పదేళ్లు పూర్తి చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగాల బ్లాక్‌మెయిల్ ఇలాగే కొనసాగితే దేశం సర్వనాశనమవుతుంది. దండం పెట్టి చెబుతున్నా.. విద్యావంతులు, విద్యార్థులు, మేధావులు, రచయితలు దీనిపై ఆలోచించాలి" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లో గురువారం రాత్రి నిర్వహించిన బస్సు యాత్ర, రోడ్ షో సందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్ల కిందట 150 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన మోదీ వాటిలో ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. "విదేశాల్లోని నల్ల డబ్బులు తీసుకొచ్చి ఒక్కో ఇంటికి 15 లక్షలు ఇస్తామన్నారు. బండి సంజయ్ తెచ్చి ఇచ్చారా!? మీ ఖాతాల్లో జమయ్యాయా!? 15 లక్షలు కాదు కదా..



మిగతా 2లో..

# పదిస్తే ముస్లిం రిజర్వేషన్ల రద్దు

### తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ చేస్తాం
### కాంగ్రెస్ రామమందిరాన్ని వ్యతిరేకించింది
### మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే
### షరియత్, ఖురాన్ ఆధారంగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు
### భువనగిరి సభలో అమిత్ షా

యాదాద్రి, మే 9 (అక్షరం న్యూస్):
"సీఎం రేవంత్‌రెడ్డీ వినూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోరు సాధిస్తాం. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా 400 స్థానాలను కైవసం చేసుకుంటాం" అని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మోదీ మూడోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దవుతాయంటూ కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేస్తోందని, తద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తోందని



మిగతా 2లో..

# హైకోర్టును ఆశ్రయించిన కవిత..

### బెయిల్ కోరుతూ పిటిషన్



న్యూఢిల్లీ, అక్షరం న్యూస్: ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసులో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ట్రయల్ కోర్టు (రౌజ్ అవెన్యూ కోర్టు) కవిత దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడంతో ఆమె ఇప్పుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
కవిత తరఫున న్యాయవాది మోహిత్ రావు ఈ పిటిషన్ దాఖలు చేయగా, ఢిల్లీ హైకోర్టులో జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట శుక్రవారం పిటిషన్ విచారణ జాబితాలో చేరింది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల

మిగతా 2లో..

# ఆ 48 గంటలు అత్యంత కీలకం

### సీఈసీ రాజీవ్ కుమార్



ఈ నెల 13న జరగనున్న నాలుగో దశ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్‌కు ముందు 48 గంటలు కీలకమని.. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఏపీ, తెలంగాణని సునిశితమైన రాష్ట్రాలుగా గుర్తించాం. నగదు ప్రవాహాన్ని అడ్డుకోవాలి. హింసకు తావులేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలి. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలని రాజీవ్‌కుమార్ సూచించారు. ప్రత్యేకించి సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చూడాలని సూచించారు. ప్రత్యేకించి ఏపీలో కొన్ని జిల్లాలు ఎంతో సునిశితమైనవిగా గుర్తించామని, ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాల్లో తరచుగా పర్యటించాలని ఆదేశించారు. ఎండలు, వడగాడ్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాగునీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని రాజీవ్‌కుమార్ దిశానిర్దేశం చేశారు.

# ముగ్గురిని మింగిన 'మున్నేరు'

### ఈత కొట్టేందుకు వెళ్లి చిన్నారులు మృతి



• 2లో

# 4న వచ్చేది ఇండియా సర్కారే : రాహుల్

రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. వరితోపాటు అన్ని పంటలకు చట్ట పరిధిలో కనీస మద్దతు ధర ఇప్పించి తీరుతామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కార్మికులకు ఇస్తున్న కూలిని రూ.250 నుంచి రూ.400కు పెంచుతామని భరోసా ఇచ్చారు. ఆశా, అంగన్‌వాడీలకు రెట్టింపు వేతనం అందజేస్తామని ప్రకటించారు. మోదీ హయాంలో కోటీశ్వరులకు దోచిపెట్టిన సొమ్మును పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. "తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పేదల కుటుంబాల జాబితా సిద్ధం చేస్తాం. పేద కుటుంబంలోని ఒక మహిళను ఎంపిక చేసి, ఆమె బ్యాంకు ఖాతాలో నెలకు రూ.8500 చొప్పున ఏటా రూ.లక్ష వేస్తాం. ఈ పథకంతో దేశంలోని ప్రతి పేద కుటుంబం జీవనమే మారిపోతుంది. మోదీ ప్రభుత్వం కోటీశ్వరులను మరింత ధనవంతులుగా చేస్తే.. మేము పేదలను లక్షాధికారులను చేస్తాం" అని పేర్కొన్నారు. మేము ఇలాంటి హామీలు ఇస్తుండటంతో మీడియా సైతం తమకు వ్యతిరేకంగా మాట్లాడుతోందని రాహుల్ ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తే స్పందించని వాళ్లు.. తాము పేదలకు మంచి చేస్తామంటే మాత్రం ప్రశ్నలు వేస్తున్నారని మండిపడ్డారు. అంబానీ, అదానీలకు మద్దతు పలికే మీడియా ఏం రాసుకున్నా పర్వా లేదని, తాము మాత్రం పేదల పక్షాన నిలుస్తామని స్పష్టం చేశారు. పేదల బ్యాంకు ఖాతాల్లో కోట్ల రూపాయలు జమ చేయబోతున్నామని పేర్కొన్నారు.

పట్టభద్రులకు అప్రెంటిసషిప్..

మోదీ పాలనలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని రాహుల్‌గాంధీ విమర్శించారు. నోట్ల రద్దు, జీఎస్టీతోపాటు అగ్నివీర్ వంటి పథకాలతో దేశంలోని కోట్లాది మంది యువతను నిరుద్యోగులుగా మారారని ధ్వజమెత్తారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తాము అప్రెంటిసషిప్ హక్కు పేరిట కొత్త చట్టం తేబోతున్నామని తెలిపారు. పట్టుభద్రులైన ధనిక కుటుంబాల పిల్లలకు మాత్రమే ఇప్పుడు అప్రెంటిసషిప్ చేసే అవకాశం ఉందని, తాము దేశంలోని ప్రతీ పట్టభద్రుడికి అప్రెంటిసషిప్ హక్కు ఇవ్వబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పాఠశాలలు, ఆస్పత్రులు, కంపెనీల్లో యువతకు అప్రెంటిస్‌షిప్ అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. ఏడాది పాటు కచ్చితంగా వారికి ఉపాధి ఉంటుందని, ఈ కాలంలో నెలకు రూ.8500చొప్పున రూ.లక్ష అందిస్తామని వివరించారు.

తెలంగాణలో ఇప్పటికే చేపట్టిన కులగణనను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించారు. దీంతో దేశంలోని పేదలు, దళితులు, బీసీ లు, ఆదివాసీలు, మైనారిటీలకు వారి భాగస్వామ్యం గురించి తెలుస్తుందని, తద్వారా దేశ రాజకీయాలు మారిపోతాయని పేర్కొన్నారు. దేశ సంపదంతా ఇప్పుడు 2శాతం మంది చేతుల్లోనే ఉందని, కులగణన తర్వాత అది మారుతుందని తెలిపారు.

రేవంత్ బృందం.. బాగా పని చేస్తోంది

"తెలంగాణలో రేవంత్ రెడ్డి బృందం ఇక్కడ చాలా బాగా పనిచేస్తోంది. ఇప్పటికే 20వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల ఆరోగ్య బీమా, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు అందిస్తుంది" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, పంద్రాగస్టులోగా రైతులకు చెందిన రూ.2లక్షల రుణాలను మాఫీ చేయనున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి లోక్‌సభకు పంపాలని సూచించారు.

సభలు విజయవంతం.. శ్రేణుల్లో జోష్

సరూర్‌నగర్ జనజాతర సభ అనంతరం సిటీ బస్సులో రాహుల్, రేవంత్‌రెడ్డి ప్రయాణించారు. దిల్‌సుఖ్‌నగర్ వద్ద వారిద్దరూ ఆర్టీసీ బస్సు ఎక్కి మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కాంగ్రెస్ పాంచ్‌న్యాయ్ కరపత్రాలను రాహుల్ అందించారు. కాగా, నర్సాపూర్, సరూర్‌నగర్ సభలు విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సాయంత్రం వేళ నిర్వహించిన సభలకు పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చారు. రాహుల్ గాంధీ, రేవంత్ వేదికపైకి చేరుకోగానే.. పీఎం, సీఎం అంటూ ప్రజలు నినాదాలు చేశారు. సరూర్‌నగర్ సభలో రేవంత్ మాట్లాడుతుండగా రాహుల్‌గాంధీ ఫొటో తీయడం.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పదిస్తే ముస్లిం రిజర్వేషన్ల రద్దు

మండిపడ్డారు. పదేళ్లు పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపామని.. మరి రిజర్వేషన్లు రద్దయ్యాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేస్తూ, ఈ వర్గాల రిజర్వేషన్ల నుంచి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 10 లోక్‌సభ స్థానాలను బీజేపీకి ఇస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని, పైగా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా మాట్లాడారు. ఈ ఎన్నికలు మోదీ, రాహుల్‌గాంధీకి మధ్య జరుగుతున్న పోరు అని.. దేశాభివృద్ధికి, జిహాద్‌కు మధ్య జరుగుతున్న పోరు అని చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు చైనా గ్యారెంటీలు అని, మోదీవి భారతీయ గ్యారెంటీలు అని చెబుతూ మోదీ మేనిఫెస్టోలో ఏం చెప్పారో అవి తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 70ఏళ్లు అయోధ్యను పట్టించుకోలేదని, ఆ పార్టీ రామ మందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీకి సన్నిహితుడైన భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ సంతకాన్ని ఫోర్జరీచేసి సస్పెండ్ అయ్యారని, అయినప్పటికీ ఆయన కాళ్లు పట్టుకుని అభ్యర్థిగా నిలబెట్టారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, వరి రూ.500బోనస్, రైతు భరోసా కింద రూ.15వేలు, బాలికలకు స్కూటీలు, తదితర హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఏ,బీ,సీ (ఎంఐఎం నేత అసదుద్దీన్, బీఆర్ఎస్, కాంగ్రెస్) ఒక్కటేనని, షరియత్, ఖురాన్ ఆధారంగా తెలంగాణను నడిస్తున్నారని ఆరోపించారు. మజ్లిస్ బీఆర్ఎస్, కాంగ్రెస్ హైదరాబాద్ విమోచన దినం జరకుండా అడ్డుకుంటాయన్నారు.

1500కోట్లతో టెక్స్‌టైల్స్ అభివృద్ధి

దేశవ్యాప్తంగా టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు కేటాయించిందని, భువనగిరిలో టెక్స్‌టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు మోదీ కృషి చేశారని అమిత్ షా తెలిపారు. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు, సూర్యపేట-సిద్దిపేట వరకు రూ.140 కోట్లతో జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను నిర్మించి పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని, జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ, కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వేస్టేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రసంగించే ముందు అమిత్ షా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి, కొమురవెల్లి మల్లన్న, జైన్ మందిర్‌లోని దేవుళ్లను తలుచుకున్నారు

# వికసిత్ కాదు.. విఫల భారత్

15 వేలు కూడా ఇవ్వలేదు. మోదీ హామీలన్నీ గ్యాస్.. ట్రాష్. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ జరగలేదు. సబ్ కా సత్యనాశ్.. దేశ్ కా సత్యనాశ్ చేశారు. వికసిత్ భారత్ కాలేదు. కానీ విఫల భారత్ అయింది" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీకి ముందు 14 మంది ప్రధాన మంత్రులు చేశారని, వారంతా 55 లక్షల కోట్ల అప్పు చేస్తే మోదీ ఒక్కడే 105 లక్షల కోట్ల అప్పు చేశారని, రూపాయి విలువ పడిపోయిందని, ఎగుమతులు తగ్గాయని విమర్శించారు. ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే తప్ప పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని కోరితే మోదీ సర్కార్ స్పందించలేదని ఆరోపించారు. బండి సంజయ్ లొడలొడా వాగుతాడని, పార్లమెంట్‌లో ఆయన మాట్లాడితే ఎవరికీ అర్థం కాదని, ఆయన మాట్లాడేది ఇంగ్లీషో.. హిందీయో, తెలుగో తెలియదని ఎద్దేవా చేశారు.

అర చేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే కాకుండా 420 హామీలు ఇచ్చిందని, వాటిలో ఏమైనా అమలయ్యాయా అని ప్రశ్నించారు. మహిళలకు రూ.2,500, కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇచ్చారా అని అడిగారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని అమలు చేసినా.. మహిళలు సర్కసలో మాదిరిగా కొట్లాడుకుంటున్నారని, వారే ఈ ఉచితం ఎందుకని తిరస్కరిస్తున్నారని తప్పుబట్టారు. తమ పాలనలో విద్యుత్తు, తాగు నీరు ఇచ్చామని, నాలుగు నెలల్లోనే ఈ దుస్థితి చూస్తుంటే కళ్లలో నీరు తిరుగుతున్నాయని అన్నారు. ఎకరాకు 15 వేల రైతుబంధు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఐదెకరాలు దాటిన వారికి ఇచ్చేది లేదని అంటున్నారని, దున్నే వారికే ఇస్తామంటున్నారని, వీటి కోసం మళ్లీ లంచాలిచ్చి అధికారుల చుట్టూ తిరగాలా? అని నిలదీశారు. ఐదెకరాలపైన భూమి ఉన్న రైతులు ఏం పాపం చేశారని కేసీఆర్ ప్రశ్నించారు. రైతుబంధును ఎత్తివేసేందుకే ఇలా మాట్లాడుతున్నారన్నారు. ఈ పరిస్థితులన్నీ చూస్తే పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం ఉంటదా.. ఊడుతుందా అర్థం కావట్లేదని అన్నారు. కాంగ్రెసకు ఓటేసి ఇప్పటికే మోసపోయామని, మళ్లీ మోసపోతే మరిన్ని ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

# ముగ్గురిని మింగిన 'మున్నేరు'





ఖమ్మం రూరల్, మే 9 : వేసవి సెలవులు కావడంతో ముగ్గురు చిన్నారులు సరదాగా ఈత కొట్టేందుకు మున్నేరు వాగు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ప్రాణాలు వదిలారు. ఈ ఘటన ఖమ్మం నగర శివారులోని మున్నేరు వాగులో గురువారం చోటుచేసుకున్నది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని మమత వైద్యశాల వెనుక రామచంద్రయ్య నగర్‌కు చెందిన ఆముదాల చిరంజీవి, లక్ష్మి దంపతుల ఇద్దరు కొడుకులు లోకేశ్ (12), హరీశ్ (10)తోపాటు అదే కాలనీకి చెందిన బానోత్ కళావతి కుమారుడు గణేశ్(9) ఈత కొట్టేందుకు దంసలాపురం-గుదిమళ్ల మధ్యలోని మున్నేరు వాగు పరిసరాలకు వెళ్లారు. అక్కడ వాగులో హైవే నిర్మాణం కోసం తీసిన గుంతలోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు పిల్లలను రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఎస్సై రామారావు, రెస్క్యూ సిబ్బందితో కలిసి ట్రైనీ ఐపీఎస్ మౌనిక ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో నీటి లోతు తెలుసుకొని పిల్లల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటల తరువాత మృతదేహాలను బయటకు తీశారు. ఘటనా స్థలంలో తమ పిల్లల మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు బోరున విలపించారు.

# హైకోర్టును ఆశ్రయించిన కవిత..

కేసులో మార్చి 15న కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కవిత తొలుత మధ్యంతర బెయిల్ కోరగా, ట్రయల్ కోర్టు నిరాకరించింది.

అనంతరం సాధారణ బెయిల్ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కూడా తోసిపుచ్చింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. మరోవైపు ఇదే కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కూడా కవితను అరెస్టు చేయగా, ఆ కేసులోనూ రౌజ్ అవెన్యూ కోర్టు బెయిల్ నిరాకరించింది. త్వరలో సీబీఐ కేసులోనూ విడిగా బెయిల్ కోరుతూ కవిత ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

# 301.03 కోట్లు సీజ్

హైదరాబాద్, మే 9 (అక్షరం న్యూస్) :
రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రూ.301.03 కోట్ల నగదు, విలువైన వస్తువులను సీజ్ చేశామని రాష్ట్ర సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడం వల్ల 8,481 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని చెప్పారు. మొత్తం 2,64,043 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,29,072 మంది ఓటు హక్కు వినియోగించుకొన్నారని తెలిపారు. వీరిలో 34,973 మంది ఉద్యోగులు ఈడీసీ ఎంపిక చేసుకొన్నారని చెప్పారు. బుధవారం నాటికి 1,75,994 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హకును వినియోగించుకొన్నారని, ఈ ఈ ప్రక్రియ ఈ నెల 10 వరకు కొనసాగనున్నదని వివరించారు.

## బీజేపీతోనే దేశ ప్రగతి సాధ్యం.

### -బిజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి.

పెద్దపల్లి/ కమాన్పూర్/ మే 9/ అక్షరం న్యూస్: భారత దేశం ప్రగతి బిజేపీతోనే సాధ్యమవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బిజెపి మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా ఆయన ప్రచారం చేశారు. నమోనా బ్యాలెట్ పేపర్లు ప్రజలకు అందజేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లు దేశాన్ని పాలించిన బీజేపీకి మూడోసారి అవకాశం కల్పిస్తే దేశం మరింత పురోగతి సాధింస్తుందన్నారు. ప్రపంచంలో భారత దేశం ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. పెద్దపల్లిలో బీజేపీకి పట్టం కడితే ఈ నియోజకవర్గం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందాన్నారు. కేంద్రంలో బీజేపీ పరిపాలన కాలంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా పేద ప్రజల అభ్యున్నతికి, దేశ ప్రగతికి బాటలు వేయడం జరిగిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ యాదవ్ లతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపైన అవగాహన సదస్సు.

పెద్దపల్లి/ కమాన్పూర్/ మే 9/ అక్షరం న్యూస్: గురువారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మండలంలోని జూలపల్లి, కమన్పూర్ మరియు నందులపల్లి గ్రామ పంచాయతీలల్లో ఐకెపి వద్ద పని చేస్తున్న మహిళలకు, జూలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ మహిళా కూలీలకు అలాగే నందులపల్లి గ్రామంలోని మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా పొందే లబ్ది గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్యవివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, పిసిపిఎన్ డిటి మరియు గృహహింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వారందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఆర్. వెంకటరమణ, మారుతి, ఉపాది హామీ మేట్ లక్ష్మణ్ మరియు ఉపాధి హామీ కూలీలు, గ్రామంలోని మహిళలు, వ్యవసాయ కూలీలు, ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.



## మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

### - కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ మే 9 (అక్షరం న్యూస్)**
జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ%-%-01 లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ%-%-01 లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.



## రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, మే -09 అక్షరం న్యూస్**
రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మంథని మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,లి మంథనిలో రేషన్ షాప్ నంబర్ 21డిని తనిఖీ చేసినప్పుడు 82.47 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని, సదరు డీలర్ ఈ రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు పంపే ఉద్దేశంతో పక్కనే ఉన్న గదిలో దాచిపెట్టగా తనిఖీలలో ఈ విషయం బయటపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం సదరు రేషన్ డీలర్ పై కేసు రిజిస్టర్ చేయబడిందని, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం..




**ఖమ్మం/ వైరా మే 9 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ , జిఎం టి ఉంద్రు శ్యామ్ బాబు వారి ఆర్థిక సహాయం తో వైరా కి చెందిన రాజు హార్ట్ కు సంబంధించిన వ్యాధి తో బాధపడుతున్న రాజు కు వైద్య ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందించారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు వైద్య ఖర్చులకు సహాయం అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు , తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ , వుయ్యూరు రామకృష్ణ,జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## బిజెపిని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం..

### సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం.



**ఖమ్మం/ వైరా మే 9 (అక్షరంన్యూస్)**

బిజెపిని గద్దె దించడమే ఇండియా కూటమిలక్ష్యం అని సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం వైరా మండలం పరిధిలోని లక్ష్మీపురం, సిరిపురం, పూసలపాడు, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం, ఖానాపురం, గన్నవరం, కొండకొడిమ, రెబ్బవరం తదితర గ్రామాల్లో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరావుతో కలిసి విస్తృతంగా పర్యటించి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. దేశాన్ని సర్వనాశనం చేసిన బిజెపిని గద్ద దించడమే లక్ష్యంగా ఇండియా కూటమి కృషి చేస్తుందని, కూటమీకి మద్దతుగా ప్రజలు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలో రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. వ్యవసాయంగాన్ని దివాలా తీపించి, నిరుద్యోగాన్ని పెంచి మహిళలకు రక్షణ లేకుండా, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని ఓడించడానికి అన్ని శక్తులు కలిసి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, కొల్ల వెంకటేశ్వరరావు, దేవభక్తిని అర్జున్ రావు, వీరభద్రం, నల్లమల్ల కోటేశ్వరరావు, బొమ్మిడాల ముత్తయ్య, బాణాల శ్రీనివాసరావు, బాణాల కృష్ణమాచారి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీమియా, ఎంపీటీసీ సభ్యురాలు మాగంటి సుందరమ్మ, మాగంటి తిరుమలరావు, శీలం వెంకటరెడ్డి, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, జగ్రిపోతుల పుష్పరాజ్యం, తుము సుధాకర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని సిపిఐ ప్రచారం.



**నాగర్ కర్నూల్ మే 9( అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలో వ్యాపారులను వారి వారి వ్యాపార షాపుల దగ్గరికి వెళ్లి సిపిఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు

ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ మారేడు శివశంకర్, సిపిఐ నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, టౌన్ సహయ కార్యదర్శి కొట్ర శేఖర్ ,సిపిఐ నాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, మహిళా సమైఖ్య నాయకురాలు కర్నే మల్లమ్మ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## చామలను భారీ మెజారిటీ తో గెలిపిస్తాం

### భువనగిరిపార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఇంచార్జ్ జమాల్ షరీఫ్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ మే9:**

భువనగి రి పార్లమెంట్ పరిధిలోని జనగామజిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ముస్లిం మైనారిటీల,ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల,కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భువనగిరి పార్లమెంట్ మైనార్టీ ఇన్చార్జి మహమ్మద్ జమాల్ షరీఫ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతతత్వ పార్టీఅని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సి,ఎస్టీ రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకు ఇస్తుందని భావోద్వేగాలను రెచ్చగొడుతోందన్నారు, అదేవిధంగా రాష్ట్రం లో సీ,ఏ,ఏ, ఎన్ ఆర్ సీ అమలు చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు. అభివృద్ధి గురించి వివరించకుండా కేవలం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని జమాల్ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్న దృష్ట్యా ఎంపీగా చామల కిరణకుమార్ రెడ్డిని గెలిపించుకోవల్సిన అవసరం ఉందన్నారు,తెలంగాణ రాష్ట్రం లో మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అలాగే బీజేపీ,బి ఆర్ ఎస్ రెండు ఒక్కటే నని మత, రాజకీయాలకు పాల్పడే బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీ ని బొందపెట్టి, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ, అమలు చేస్తున్న 6గ్యారంటీ ల ఉచిత పథకాలను, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ వస్తే ఇంకా మరిన్ని,ఉచిత పథకాలు వస్తాయని,ఇవన్నీ అమలు కావాలంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు కార్యక్రమంలో బుచ్చిరెడ్డి ఎండీ రపి మెటీన్, విజయ్ కుమార్ , రవి , సురేష్ , పాండు , మహబూబ్ , సల్మాన్ , బాబా , ముజ్జు , ఇల్యాస్ , అన్సారీ , ఆఫ్సార్ , ముజేహిద్ , అన్వార్ , అబ్దుల్ అహ్మద్ లు పాల్గొన్నారు



## 108 వాహన సేవలను సద్వినియోగం చేసుకోండి

### ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 09(అక్షరం న్యూస్):**

108 వాహన సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రమాదాలు జరిగినపుడు స్థానికులు 108కి కాల్ చేయడం ద్వారా వారి ప్రాణాలను రక్షించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో 108 అందిస్తున్న సేవలను, వినియోగించుకోవాల్సిన పద్ధతులపై ప్రజలకు, వైద్య సిబ్బందికి, ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108,102 వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం ఈ వాహనాల్లో అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్‌తో అనేక సౌకర్యాలు ఉన్నాయని తద్వారా వాహనంలోనే రోగికి అవసరమైన ఫస్ట్ ఎయిడ్ అందించే వీలుందని, రోగి ప్రాణాలు కాపాడేందుకు అవకాశాలున్నాయని అన్నారు. 108లో సేవలందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అలాగే 108 వాహనంలో ఉన్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజేశ్వర్ రెడ్డి, హెచ్ వి ఎస్ రాజయ్య, రత్నభారతి, 108 జిల్లా అధికారి లక్ష్మణ్, స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్, పైలెట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### మైనార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మే.09/ అక్షరం న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పరిపాలనలో రైతుల, కార్మికుల పట్ల బీజేపీ వ్యతిరేక విధాలానాలను అవలంబిస్తూ ప్రమాదకమైనటువంటి పరిపాలన కొన సాగించిందని, బీజేపీని ఓడించి కాంగ్రెస్ ను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క ముస్లిమ్ బాధ్యతగా తమ తమ ఓటు హక్కు వినియోగించాలని, ఓట్లు చిలకుండా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మైనార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరు బీజేపీ ఓటమే లక్ష్యంగా ఓటర్లను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెల్పించడానికి కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు.

## మందకృష్ణ మాదిగ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### టి ఎమ్మార్పీఎస్ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సారంగపాణి



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 09(అక్షరం న్యూస్):**

మతోన్మాద బిజెపికి మద్దతు ప్రకటించిన మందకృష్ణ మాదిగను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని టి ఎమ్మార్పీఎస్ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సారంగపాణి విమర్శించారు. గురువారం మండలంలోని ముల్కనూరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ, మాదిగ జాతిని బిజెపికి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మాదిగలు ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపులో మాదిగలకు అన్యాయం చేశారన్నారు. ఏబిసిడి వర్గీకరణ పేరుతో బిజెపి పంచన చేరి మాదిగలను మోసం చేశాడని అన్నారు. కెసిఆర్ మాదిగల అభ్యున్నతికి కృషి చేశారని, బి ఆర్ ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల చక్రపాణి, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అంబాల వెంకటేష్, కొమ్ముల నగేష్, కొమ్ముల రవి, అంబాల బక్కరాజు, కనకం శంకర్, మాడుగుల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలకు ప్రజలు బ్రాహ్మరథం

### -కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం..

**జఫర్ గడ్, మే09, అక్షరంన్యూస్ :**

సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధికి పాటు పడుతున్న అధికార కాంగ్రెస్ పార్టీనే ఎంపీ ఎన్నికల్లో ఆదరించాలని జఫర్గడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. జఫర్గడ్ మండల కేంద్రంలోని పలు వీధుల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగాపురం ఇందిరా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు వరంగల్ ఎంపీ.అభ్యర్థిని కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కర పత్రాలను అందజేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టపూరి విజయ్ కుమార్ గౌడ్,పిఏసీఎస్ వైస్ చైర్మన్ ఎం.నర్సింగం, పట్టపూరి క్రిష్ణ,బైరి సోమన్న, కన్న వెంకటయ్య,మాతరసి జయమ్మ,సాకి లింగస్వామి, ఎం.క్రాంతి, సోమశేఖర్, మల్లేశం,సుధాకర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ .



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ మే 9 ( అక్షరం న్యూస్)**

తెలకపల్లి మార్కెట్ యార్డ్ లో మండల మహిళా సమాఖ్య అద్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ గురువారం పరిశీలించారు .ధాన్యం తేమ శాతం 14 శాతం ఉండాలని ఏ గ్రేడు 2203 రూపాయలు . సాధారణ గ్రేడు. 2183 రూపాయలు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు పంపించాలని సిబ్బంది కి సూచించారు.

మండలం లో 7 కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని తెలకపల్లి మండలంలోని సన్న కారు రైతులు అందరూ సద్వినిగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నిరంజన్.ఏఈఓ .రాధిక . కమిటీ వారు స్వాతి.సీసీలు నరసింహ. సుకునయ్య. వివో ఏలు .పర్వత్ బేగం. మహేశ్వరి ఆంజనేయులు భార్గవి. రైతులు పాల్గొన్నారు

## బోరు మోటారు, సామగ్రి వితరణ



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 09 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద నూతనంగా వేసిన బోరుకు మోటర్ కావాలని గౌడ కులస్తులు గ్రామానికి చెందిన బద్దం వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అందుకు వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి తన అత్తా - మామ యాళ్ల రాజవ్వ - వెంకటరెడ్డి జ్ఞాపకార్థం గురువారం మోటర్ ను స్వయంగా కొనుగోలు చేసి ఆలయం వద్ద బోరుకు బిగింపు చేయించారు. అడిగిన వెంటనే కాదనకుండా బోరుకు మోటార్ ఇచ్చి సహకరించిన వెంకట్ రెడ్డికి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేస్తూ గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు నిత్యవసరాలు పంపిణీ..





**ఖమ్మం/ వైరా మే 9 (అక్షరంన్యూస్)**

వైరా: మండల పరిధిలోని పాలుడుగు గ్రామానికి చెందిన యూత్ సభ్యులు సోషల్ మీడియాలో చేయి చేయి కలిపి పేదవారికి సహాయం చేద్దాం అనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సుమారు 5000 రూపాయలు విరాళాలు సేకరించి గురువారం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించి పేదలకు సహాయం చేసిన వారిని గ్రామస్తులు అభినందించారు. సహాయం పొందుకున్న వారు గ్రూపు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ యూత్,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి రఘురాం రెడ్డి కి ఓట్లేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలి....

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్.

**ఖమ్మం /వైరా మే 9 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో 5,6 వార్డుల నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తారీకు జరిగే లోకసభ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసిఖమ్మం కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ ప్రచారం నిర్వహించారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తద్వారా వారి జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులువెంపటి రంగారావు, పూర్ణ, బొగ్గారపు రామారావు, ఆవుల రవి, ఒక్కరే ని లింగయ్య, కోలా వంశీ తదితరులు పాల్గొన్నారు.



# మతతత్వ, కార్పొరేట్ పార్టీని తెలంగాణలో అడుగుపెట్టనీయం

- రఘురాం రెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు...
- రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి....
- బిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లే....
- మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇండియా కూటమిని గెలిపిద్దాం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషా
- రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం.....



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.09/ అక్షరం న్యూస్:**
సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా అన్నారు. రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ గురువారం పట్టణంలోని పలు వార్డులలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వంనికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దాంగా ఉన్నారు అని, పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మతతత్వ కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోవని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూతులో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకస పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, మడుపు ఉపేంద్ర చారి, వై వెంకట్రామయ్య, జకరయ్య, వైయస్ గిరి, ఎస్.కె.పాషా, సాయి, గాలి పద్మ లక్ష్మి, అన్నారపు అశోక్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 09(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరులో మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమైందని, భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని ధీమ వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ తోనే రాజ్యాంగానికి రక్షణ కల్పించబడుతుందని, కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ఉన్న రిజర్వేషన్లు హక్కులను కాపాడుకోవాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు.
కాంగ్రెస్ పాలనలోనే అనేక సంక్షేమ పథకాలు, పేదలకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ దేశంలోని సామాన్య , పేద ప్రజల కొరకు కాకుండా దేశంలోని బడా కార్పొరేట్ సంస్థల కొరకు పని చేసిందని విమర్శించారు. గత 70 ఏళ్లలో స్థాపించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన ఘనత బిజెపికి దక్కుతుందని దుయ్యబట్టారు.గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వ్యవసాయ కూలీలకు భూములు పంచి వారి సామాజిక స్థితిని మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని, బిజెపి అధికారంలో ఉన్న గత పది ఏళ్ల లో దేశంలో మతసామరస్యం దెబ్బతిందని మణిపూర్ లాంటి రాష్ట్రాలలో ఒక వర్గం.. మరో వర్గంపై దాడులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజలు పార్టీలకు అతీతంగా రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల వినోద్ కుమార్, బొల్లంపల్లి ప్రకాష్, బుసమల్ల రాజు, గంగారపు రవి, వేముల జగదీష్, గిరిమల్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు జిల్లాలో స్థానం లేదు

**-రఘురాం రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేపట్టాలి**
**కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.09/ అక్షరం న్యూస్:**
కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. మతతత్వ, కార్పొరేట్ విధానాలతో బిజెపి, అహంకార, దోపిడీ విధానాలతో బిఆర్ఎస్ ప్రజల విశ్వాస్వాన్ని కోల్పోయాయని, ఖమ్మం జిల్లాలో ఆ పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితోలో లేరన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడం ఖాయమని, పార్లమెంటులో జిల్లా ప్రజల వాహిని వినిపించేందుకు రఘురాం రెడ్డిని గెలిపించాలని అందుకోసం ప్రజా క్షేత్రంలో బిజెపి, బిఆర్ఎస్ ఫైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులూ చంద్రగిరి శ్రీనివాస రావు, ముత్యాల విశ్వనాథం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వి. పూర్ణచందర్ రావు, అడుసుమిల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అభివృద్ధి

**- మాజీ జెడ్పీటీసీ మైదం వరప్రసాద్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమ అభివృద్ధి అని పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిత్వాన్ని బలపరచండనీ మాజీ జెడ్పీటీసీ మైదం వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఉపాధి హామీ పనులు జరిగే పని ప్రదేశానికి చేరుకొని మజ్జిగ పంపిణీ చేసి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన మాటను కచ్చితంగా చేసి చూపించే పార్టీ కాంగ్రెస్ అని, మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలుపరిచి పేద, నిరుద్యోగ, విద్యార్థి, మహిళలకు సంపూర్ణ న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా ఆదివారం పేట గ్రామా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఇచ్చిన మాట కోసం ఎంత కష్టం అయినా భరించి, ఆంజనేయుడు లాగ మీకు కాపలా కాస్తామని ప్రతిజ్ఞ భునారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేపచెట్టు రాజేష%శీ%, మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగ రావు, సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఇస్మైల్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల పట్ల చిత్తశుద్ధి ఏది

**-రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**-రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్:**
కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని కల్లాలల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం రామగిరి మండలం బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐకెపి సెంటర్లలో ప్రచార నిర్వహించి రైతులతో మాట్లాడారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నెలరోజులు అయినా కూడా వడ్లు కళ్ళల్లో పోసి రైతులు బాధపడుతున్నా కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఒకపక్క వాతావరణం అనుకూలించక అకాల వర్షాలు పడుతుంటే పంట మొత్తం తడిసి ముద్దయితే రైతులు ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది రైతు ప్రభుత్వమని రైతులను ఆదుకుంటామని గతంలో రైతులకు అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ రైతుబంధు పెంచుదాం రైతు భరోసా పెంచడం కౌలు రైతులకు రైతుబంధు ఇస్తాం రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు కనీసం ఇప్పుడు నెల రోజులు కళ్ళలలో వడ్లు ఉన్నా కూడా ఒక్క నాయకుడు కూడా వచ్చి అధికారులతోని మాట్లాడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధ ప్రతిపాదక వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు..ఈ కార్యక్రమంలో, దొంతుల సురేష్,తీగల శ్రీధర్,తోట్ల రాజు,మెరుగు శ్రీకాంత్,ఇరుగురాల సంపత్ తదితరులు పాలుగోన్నారు.

## దేశ చరిత్రలో ఏ సీఎం ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు మాజీ సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టారు.

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**కొడకండ్ల,మే09(అక్షరం న్యూస్):**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల పరిధిలోని రంగాపురం,రేగుల,రేగుల తండ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ సీఎం ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను మాజీ సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టారని,పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ నాయకులు


**కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**పెద్దపల్లి టౌన్ మే 09 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని ఆర్ కే గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పద్మశాలి సంఘం నాయకులు గురువారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు చేరిన వారు ఆడెపు సుధాకర్ వల్స నిలయ్య బిఆర్ఎస్ నాయకులతో పాటు పద్మశాలి సంఘం సభ్యులు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట వెన్నంపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరియు సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే

**-కూనంనేని సమక్షంలో 130 కుటుంబాలు సిపిఐలో చేరిక**
**-పార్టీ శ్రేణులు భాధ్యతాయుతంగా పనిచేయాలి**
**-సమస్యల పరిస్కారమే సిపిఐ అజెండా**
**-కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.09/ అక్షరం న్యూస్**
ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐ పార్టీ మాత్రమే నని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీకి చెందిన లగడపాటి రమేష్ చంద్, తేలిక పుల్లయ్య, గంపల రవీందర్, సుజాతనగర్ మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ భీమ్లా, కొర్ర శ్రీను, బాబూలాల్, కొత్తగూడెం మున్సిపాలిటీ 28, 30వ వార్డులకు చెందిన దాసరి శ్రీను, జె శ్రీనివాస్, తాడూరి రుక్మిణి, కోరి దేవి, సాగరపు వెంకటలక్ష్మి నేతృత్వంలో మూడు ప్రాంతాలకు చెందిన 130 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కే. సాబీర్ పాషా సమక్షంలో సీపీఐ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జక్కుల రాములు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయికుమార్, తాళ్ల వెంకటేశ్వర్ రావు, యూసఫ్, బానోత్ గోవిందు, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, రత్నకుమారి, భూక్యా శ్రీను, మంగియా తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్:**
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బేగంపేట గ్రామంలోని సమ్మయ్య కుంటలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అనంతరం పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ఉపాధి హామీ కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## స్థాయిని మరిచి మాట్లాడితే సహించేది లేదు.

**-నాడు దేవుడన్న పుట్ట మధు ఈనాడు చెడ్డోడు ఆయ్యాడా?**
**-బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అనిల్.**



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే 9/ అక్షరం న్యూస్: అధికారం కోసం పార్టీలు మారి స్థాయిని మరిచి మాట్లాడితే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఓ నాయకుడు బీఆర్ఎస్ పార్టీలో కొన్నాళ్ళు ఉండి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఇష్టారీతిలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు తమకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రాణహాని ఉందని, ఆ పార్టీ నాయకులు వేదిస్తున్నారని, అప్పటి మంథని ఎమ్మెల్యే, ప్రస్తుత జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వద్దకు వచ్చి గోడు వెల్లబోసుకుంటే బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని సముచిత స్థానం కల్పిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని మా నాయకుడు పుట్ట మధుకర్ గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని అన్నారు. ఈనాడు బీఆర్ఎస్ పార్టీ ఓడిపోగానే కాంగ్రెస్‌లో చేరిన సదరు నాయకుడు బిఆర్ఎస్ పార్టీ మరియు జెడ్పీ చైర్మన్ గురించి వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. నాయకులు పోతే మరింత మంది నాయకులను తయారు చేసే సత్తా బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. నాడు పుట్ట మధూకర్ దేవుడని ఆయన వెంట తిరిగిన సదరు నాయకుడికి ఈనాడు పుట్ట మధూకర్ చెడ్డోడు అయ్యాడా అని ప్రశ్నించారు. ఆనాడు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఇదే మంత్రి శ్రీధర్‌బాబును, కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించలేదా అని ప్రశ్నించారు. ఆనాడు విమర్శించినోళ్లు ఈనాడు మంచోళ్లు ఎట్లా అయిండ్లన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి ఊసరవెల్లి నాయకులను ప్రోత్సహిస్తే నష్టపోతారని, మంత్రి శ్రీధర్‌బాబు సైతం ఇలాంటి నాయకుల వ్యవహార శైలిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇలాంటి నాయకులను ప్రోత్సహిస్తే 2014లో జరిగినట్లే జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. పార్టీ మారితే నష్టం లేదు కానీ పార్టీ మారి ఎదుటి పార్టీ నాయకులపై నిందలు వేయడం సరికాదని ఆయన హితవుపలికారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉందని, అప్పటి వరకు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారని గొప్పలు చెప్పడం హస్యాస్పదమన్నారు. అవకాశవాద రాజకీయాలు చేయడం సరికాదని, అలాంటి నాయకులతో పార్టీకి ముప్పు తప్పదన్నారు. ఈనాడు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లను చూసి ఇటు ప్రజలు అటు కాంగ్రెస్ కార్యకర్తలు ఛీ కొడుతున్నారని ఆయన అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మెప్పు కోసం అహంకారపూరితంగా మాట్లాడితే తగిన బుద్ధి చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మండల బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ ప్రజాప్రతినిధులు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, పోల్దాసరి సాయికుమార్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, దీకొండ కొమురయ్య, ఎలబోయిన రాంమూర్తి, ఆకనపల్లి సుధాకర్, సాగర్ల పవన్, దేవేందర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పాలి

## కారు గుర్తుకే ఓటెయ్యండి...పెద్దపెల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని పెద్దపల్లి జిల్లా మే 9 అక్షరం న్యూస్

అమలుకాని ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పెద్దపెల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం గోదావరిఖని బస్ డిపో ఆర్టీసీ సిబ్బందిని కలిసి కాంగ్రెస్ చేసిన మోసాలను ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రజల తరపున గొంతెత్తాలంటే.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దని వారు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేసిఆర్ కు మద్దతుగా నిలిచి.. భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తో కలిసి ఆయన అభ్యర్థించారు.

# బి ఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలి : ప్రేమ్ కుమార్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 9/ అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ చేతిలో మోసపోయారని మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి డివిజన్లో పద్మశాలి పురంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల మరియు కార్యకర్తల ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి బీ ఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలు ప్రజలను పూర్తిగా మోసం చేశాయన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే మోసపూరిత మాటలు చెబుతూ ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయారన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారన్నారు. ఈ కార్యక్రమంలో కాశి గారి యాదగిరి. సంకురి జయప్రకాష్.యంజాల మహేష్ రాజ్. సీతారాం మహిపాల్ మసన వెంకటేష్. కమ్మూర్తి ఎల్లప్ప. సంకురి శ్రీకాంత్. గోల్కొండ రాము యాదవ్. బసప్ప. పున్న యాదగిరి. రచ్చ యాదగిరి, సంకురి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వినోద్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు పర్శరాములు గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ మే 09 (అక్షరం న్యూస్)

కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో వినోద్ కుమార్ ని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు.పార్లమెంటు ఎన్నికల్లో వినోద్ కుమార్ వెంట ఉంటామని స్పష్టం చేశారు.వినోద్ కుమార్ తో పర్శరాములు గౌడ్ పలు విషయాలపై చర్చించారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కమిషనర్ శరత్చంద్ర




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 9 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టా పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాల, బండ్లగూడ ఎం పిపిఎస్ స్కూల్, శివాజీ యూత్ బిల్డింగ్, వార్డు కార్యాలయం,కాళీమందిర్ ప్రభుత్వ పాఠశాల, అభ్యుదయ నగర్ కమ్యూనిటీ హాల్ దర్గా, హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి శానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శానిటరీ జవాన్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్,శానిటరీ జవాన్లు జగన్, సురేష్, శ్రీధర్, నరేందర్, తౌఫీక్, యాదగిరి, సుభాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంను విచ్ఛిన్నం చేసిన కాంగ్రెస్





- ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన వైనం
- కార్పొరేట్ యజమానులు ప్రజా సేవకులు కాలేరు
- మీ ఆశీర్వాదంతోనే ఉన్నత స్థాయికి ఎదిగాను
- మోసం చేసిన కాంగ్రెస్ను మట్టికరిపించాలి
- కారు గుర్తుకు ఓటేసి కెసిఆర్ కు బలం పెంచాలి
- ప్రశ్నించే నాయకత్వానికి అండగా నిలబడాలి...పెద్దపల్లి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని పెద్దపల్లి జిల్లా మే 9 అక్షరం న్యూస్బీ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రజా సంక్షేమ పథకాలు విచిన్నమయ్యాయని పెద్దపల్లి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం స్థానిక ఎల్బీనగర్, తిలక్ నగర్ సెంటర్ లలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లకు ఆయన హాజరై మాట్లాడారు. గత కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఏనాడు కూడా తెలంగాణ ప్రాంతంపై మక్కువ చూపలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ఏర్పడ్డాక దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ప్రణాళికబద్ధంగా అమలు అయ్యాయి. కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి హామీలతో అమాయక ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కింది. ప్రతి ఆడపడుచుకు రూ.2500, పెంచదారలకు 4వేలు, రూ.500లకే గ్యాస్ కనెక్షన్, పంట సాగు బడికి రూ.15వేలు, ప్రతి ఆడపడుచు పెళ్లికి రూ. లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని నమ్మబలికి.. ఈనాటికి కూడా ఒక హామీని అమలు చేయక ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే విధంగా చేయాలంటే.. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కెసిఆర్ కు బలం చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు ఓ అగర్భ శ్రీమంతునికి.. భూగర్భ కార్మికునికి జరుగుతున్న ఎన్నికలని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎక్కడో హైదరాబాదులో ఉండే అతను ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి వెళ్లే వ్యక్తి అని ఆయన అన్నారు. స్థానికునిగా.. సింగరేణి కార్మికునిగా.. కార్మిక సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఎన్నికల అవకాశం కల్పిస్తే ప్రజలకు అండగా నిలుస్తానని ఆయన అన్నారు. వెంకట స్వామి కుటుంబం అధికారం కోసమే తప్ప ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి ఉండదని ఆయన అన్నారు. కాకా కుటుంబంలో చెన్నూరు ఎమ్మెల్యేగా, బెల్లంపల్లి ఎమ్మెల్యేగా సాగుతున్నారని.. అధికారం వ్యామోహంతో పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీకృష్ణ బరిలో ఉన్నారని ఆయన అన్నారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో సంక్షేమ పథకాలతో రాష్ట్రం వర్ధిల్లిందని ఆయన అన్నారు. అమలు కానీ ఆరు గ్యారెంటీ హామీలతో ప్రజలను నమ్మించి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ఆయన అన్నారు. ఈ ప్రాంతం బిడ్డగా మీ ఆశీర్వాదంతో ఉన్నత స్థాయికి ఎదిగానని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం సజావుగా ఉండాలన్న ప్రశ్నించే నాయకత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పుడే మన హక్కులు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ చేసిన ద్రోహానికి బిఆర్ఎస్ మద్దతుగా నిలిచి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనతో ప్రజలు విసిగి చెందారని.. కాంగ్రెస్పై తీవ్రత వ్యతిరేకత వచ్చిందని ఆయన అన్నారు. ఈ మట్టి పై పుట్టిన బిడ్డగా సింగరేణి కార్మిక సమస్య తెలిసిన వ్యక్తిగా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. రాబోయే కాలంలో సింగరేణి సంస్థకు అతిపెద్ద ప్రమాదం పొంచి ఉన్నదని.. సింగరేణిని అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. బిజెపి కాంగ్రెస్కు ఓటు వేస్తే రాష్ట్రానికి నష్టం తప్పదని ఆయన హెచ్చరించారు. ముందుగా పెద్దపల్లి ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమాలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మనోడు.. సింగరేణి కార్మికుడు అయిన కొప్పుల ఈశ్వరుని ఎంపీగా గెలిపించుకుందాం....పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్.

ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా.. సింగరేణి కార్మికునిగా మృదు స్వభావి అయినటువంటి కొప్పుల ఈశ్వర్ ను పెద్దపెల్లి ఎంపీగా పెంచుకుందామని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన విజృంభిస్తుందని.. ప్రభుత్వానికి చరమగీతం పాడాలంటే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ ఆశీర్వదించి పెద్దపెల్లి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మట్టిలో పుట్టిన వ్యక్తికి కార్మిక సమస్యలు తెలుస్తాయని అలాంటి వ్యక్తియే కొప్పుల ఈశ్వర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు కావాలంటే కెసిఆర్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# ఆశపెట్టి..గోస పెడుతున్న కాంగ్రెస్..



- ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కింది
- 10 ఏళ్ల పాటు సురక్షితంగా తెలంగాణ ప్రజలు
- మోసాన్ని గ్రహించి.. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పే యోచనలో ప్రజలు
- ప్రభుత్వ మోసాన్ని ప్రశ్నించాలంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెయ్యాలి
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా మే 9 అక్షరం న్యూస్

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి.. కేసిఆర్ కంటే గొప్ప పాలన అందిస్తామంటూ ఆశపెట్టి, చివరకు నమ్మిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతోందని పెద్దపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. గురువారం పాలకుర్తి మండల పరిధిలోని తక్కలపల్లి, పాలకుర్తి, వేంనూరు గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను కలుసుకొని ఆయన ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 70 ఏళ్ల కాలంలో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడు కూడా తెలంగాణ క్షేమం కోసం ఆలోచన చేయలేదని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 ఏళ్ల పాటు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించారని.. కేవలం పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలులోలేని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలుచేసారని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పంట సాగు కోసం రూ.10వేలు, రైతు చనిపోతే అతని కుటుంబం సంక్షేమం కోసం రూ.5లక్షల బీమా, కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతో లక్షల ఎకరాలకు సాగునీరు. 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు, అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం కేసిఆర్ నిరంతరంగా కృషి చేశారని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పై బురద చల్లే దురాలోచన చేసి.. కేసిఆర్ పాలనపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా.. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి ప్రభుత్వం ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రతి ఆడపడుచుకు రూ.2500, పెన్షన్ దారులకు రూ.4000, రైతుబంధు రూ.15000, ఆడపడుచు పెళ్లికి రూ. లక్షతోపాటు తులం బంగారం తదితర మోసపూరిత అమలుకాని హామీలను ప్రకటించి.. ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. కాగా ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేశారని, నిధులు విడుదలవుతాయని.. వాటిని ఆపడం ఎవరితరం కాదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజా సంక్షేమం పట్టకుండా అధికార వ్యామోహం కోసం కాకా కుటుంబం అర్రులు చాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించడానికి.. ఇచ్చిన హామీల అమలుకు ప్రజల పక్షాన గొంతుక వినిపించడానికి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రజల హక్కుల కోసం.. సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాటు మళ్ళీ జరగకుండా ఉండే విధంగా ప్రజలు సిద్ధంగా ఉన్నారని చందర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ కు ఓటు వెయ్యండి

**సింగరేణి ఉద్యోగ ఏరియాలలో ఊకంటి గోపాలరావు, ఆకునూరి, వీర బాబు,శౌరి విస్తృత ప్రచారం**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.09/ అక్షరం న్యూస్‌బీ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఎండి మరియు డాక్టర్ క్వార్టర్లుఏరియాలలో ఊకంటి గోపాలరావు, ఆకునూరి కనకరాజు, వీర బాబు, జెబి శౌరి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ కు ఓటు వేయాలని ,కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి సుప్రియ, స్వప్న, కౌన్సిలర్ లక్ష్మణ్ ,ఎం.లక్ష్మణ్న్, రౌండ్ల కొమరయ్య, తమ్మ బాబురావు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శనిగరంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



కోహెడ/సిద్దిపేట,మే 09(అక్షరం న్యూస్)కోహెడ మండలం శనిరం గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ రాజా శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి శశిధర్ నక్క అనిల్ చల్ల తిరుపతి దర్శనాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదల్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులుగా మోర భద్రేశం నియామకం



చొప్పదండి/ కరీంనగర్,మే 09 (అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ సేవాదల్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు గా మోర భద్రేశం ను సేవాదల్ జిల్లా అధ్యక్షులు పాతి మదుబాబు నియామకం చేశారు.ఈ సందర్భంగా మోర భద్రేశం గమాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, జిల్లా అధ్యక్షులు పాతి మదుబాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రధాని మోడీని కలిసే అవకాశం రావటం జీవిత కాల అదృష్టం

- **ప్రధాని మోడీ ని కలిసే అవకాశం అంటే**
- **జీవిత కాల కళ నిజమైన సమయం**
- **దీని ముందు ఏ పదవీ పెద్దది కాదు**
- **బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**



చొప్పదండి /కరీంనగర్,మే 09 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ బుధవారం రోజున వేములవాడ లో జరిగిన బీజేపీ పార్టీ సమావేశం లో భారత దేశ ప్రధాని మోడీ ని కలుసుకున్నారు.ఈ సందర్భంగా బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతీ బీజేపీ కార్యకర్త కళ , నా కళ నిజం అయింది అంటే నేను నమ్మలేకపోతున్నాను ఒక సామాన్య బీజేపీ కార్యకర్తని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసే అవకాశం ఒక భారతీయ జనతా పార్టీ లోనే సాధ్యము.ఇంత పెద్ద అవకాశము నా జీవితంలో వస్తాది అని అనుకోలేదు. ఇంత అద్భుతమైన ఇలాంటి అవకాశాన్ని కలిపించిన నా గురువు బండి సంజయ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు, నేను ఎల్లప్పుడు బండి సంజయ్ కు రుణపడి ఉంటాను అని బత్తిని ప్రశాంత్ అన్నారు.

# బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని నాశనం చేస్తుంది..

- **రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్...**
- **మతోన్మాద బిజెపి ఓటమే ధ్యేయంగా పని చేయాలి.**
- **సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.**







హుస్నాబాద్ /సిద్దిపేట మే 09(అక్షరం న్యూస్ )

బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్ అన్నారు.గురువారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో జరిగిన సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటి నుండి పేద ప్రజలను కొట్టి పెద్దలకు పంచిపెట్టారని నల్లదనం,పెద్దనోట్లరద్దుతో సామాన్య ప్రజలు అతలాకుతలం అయ్యారని మంత్రి పొన్నం ప్రభకర్ గుర్తుచేసారు. మల్లి బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికే పేను ప్రమాదం ఉందని అందుకే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభకర్ కోరారు.కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా గేలిచిన బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలోని హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా తనకు కెటాయించిన నిధులను కూడా ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం అసమర్థత వల్లే 20 కోట్ల నిధులు వాపస్ పోయేలా చేసిన బండి సంజయ్ ని చిత్తుచిత్తుగా ఓడించేందుకు కాంగ్రెస్ భారత కమ్యునిస్టుపార్టీ సిపిఐ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఇండియా కూటమి తరుపున పోటీ చేస్తున్న సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ మర్రి వెంకటస్వామి, సిద్దిపేట హన్మకొండ జిల్లాల సిపిఐ జిల్లా కార్యదర్శులు మంద పవన్,కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,అదరి శ్రీనివాస్,పొనగంటి కేదారి, నియోజకవర్గ నాయకులు బోయిని అశోక్,యెడల వనేష్,జాగీర్ సత్యనారా యణ, కనుకుట్ల శంకర్,కోయడ సృజన్ కుమార్,కిష్టపురం లక్ష్మణ్,చాడ శ్రీధర్ రెడ్డి, చిగురుమామిడి,సైదాపుర్ ,ఎల్కతుర్తి,అక్కన్నపేట,కోహెడ మండలాల సిపిఐ మండల కార్యదర్శులు నాగెల్లి లక్ష్మారెడ్డి,కంది రవిందర్ రెడ్డి,ఉట్కూరి రాములు,కోమ్ముల భాస్కర్,ముంజ గోపి,భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాల్లు గూడెం లక్ష్మి,కిన్నెర మల్లవ్వ,మంచాల రమాదేవి,గూడ పద్మ పాటు నియోజకవర్గం లోని గ్రామ శాఖ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఎన్నికల విధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి..



హుస్నాబాద్ /సిద్దిపేట మే 09(అక్షరం న్యూస్ )

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి గురువారం రోజున అధికారులతో ఎన్నికల విధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు నిర్వహణలో హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్స్ సందర్శించి అందులో నిర్వహిస్తున్న ప్రతి కౌంటర్ ను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా కోరారు. మే 10వ తేదీ వరకు ఇట్టి సెంటర్స్ నిర్వహించబడునని ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కు కలిగి ప్రతి ఒక్కరు తమ తమ ఓటును హక్కును వినియోగించుకోవలసినది గా కోరారు. ఎన్నికల నిర్వహణలో అత్యంత పకడ్బందీ నిర్వహించవలసిన ప్రక్రియ స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ.. స్ట్రాంగ్ రూమ్ ఐఓసీ బిల్డింగ్ లో హుస్నాబాద్ మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న స్ట్రాంగ్ రూములను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హుస్నాబాద్ బాయ్స్ హై స్కూల్ లోని పోలింగ్ కేంద్రం నెంబర్ 6 ,7 ,8 లను సందర్శించి ఓటర్ల వివరాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి. రామ్మూర్తి, హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు రుక్మిణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోదీ ని కలవడం నా అదృష్టం...

పైడిపల్లి శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు..



కరీంనగర్/ చిగురుమామిడి/ మే 09(అక్షర న్యూస్)

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వేములవాడ పట్టణం లో జరిగిన బహిరంగ సభలో పాల్గొనడా నికి వచ్చిన విశ్వ గురువు, భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి స్వాగతం పలికిన బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు శ్రీనివాస్. ఈ సందర్భంగా పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ నేత విశ్వ గురువు గౌరవ నరేంద్ర మోదీ గారిని కలవడం చాలా సంతోషం,ఇది జీవితం లో మర్చిపోలేని సంఘటన అన్నారు.మరోసారి మన దేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కావాలంటే మనం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కమలం పువ్వు పై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని మాట్లాడారు .నరేంద్ర మోదీ గారిని కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ని చిగురుమామిడి మండల ప్రజలు ముఖ్యంగా కొండాపూర్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు...

## యూపీఎస్సీ , ఎన్డీఏ పరీక్ష ఫలితాలలో అయిదుగురు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఉత్తీర్ణత




ఉత్తీర్ణత సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు

చొప్పదండి/ కరీంనగర్, 09( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు అయిదుగురు యూపీఎస్సీ , ఎన్డీఏ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా అయిదుగురు విద్యార్తులు వీ. అభిలాష్, ఆర్. సిద్దార్థ జీ. వినయ్ కుమార్, జే. నర్సింహులు, ఎం. విష్ణు వర్ధన్ లను తెలాంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సెక్రెటరీ సీతాలక్ష్మి, డైరెక్టర్ కే. సీ. రావ్, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సీఎచ్. లచ్చయ్య, ఓఎస్డీ పీ. ఎస్. శర్మ లు ఈ అయిదుగురు విద్యార్థులను, అలాగే ఈ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ఎంతగానో కృషి చేసినసైనిక్ స్కూల్ ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

## సొంత గూటికి చేరుకున్న చొప్పదండి పట్టణ యువకులు

- **ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బీజేపీ లో తిరిగి చేరిన**
- **తాడూరి శివ కృష్ణ,అనుమాండ్ల కోటేష్, యాభై మంది యువకులు**



చొప్పదండి /కరీంనగర్, మే 09 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజు గంగాధర లో జరిగిన చొప్పదండి నియోజకవర్గం స్థాయి బూత్ ఎజెంట్ సమ్మేళనం సభకి వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సమక్షంలో గత అసెంబ్లీ ఎన్నికల లొ వ్యక్తిగత కారణాల వలన పార్టి ని విడిచి బిఆర్ఎస్ పార్టి లో చేరిన 50మంది యువకులు తాడురి శివ కృష్ణతో పాటూ అనుమాండ్ల కోటేశ్, పెద్ది సంపత్, పొన్నాల అజేయ్, ఎముండ్ల రాకేష్, అనిల్, రాజేందర్, మహేష్, శ్రీకాంత్, రాజు, తదితరులు మళ్ళీ తిరిగి భారతీయ జనతా పార్టీలో చేరినారు.రానున్న రోజుల్లో బండి సంజయ్ గెలుపు కోసం పని చేసి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం లోకి రావటం తథ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రవణ్ కుమార్, గుండేటి శివ శంకర్, జిట్ట కుమార్, గుర్రం సమర సింహ రెడ్డి , వడ్లూరి సుధాకర్, చల్ల అనుష్, కళ్యాణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు...

కోహెడ/సిద్దిపేట,మే 09(అక్షరం న్యూస్)కోహెడ మండలం లోని తంగళ్ళపల్లి గ్రామానికీ చెందిన బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.వారికి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చెప్యాల సత్తయ్య,కత్తి కిష్టయ్య, పచిమట్ల సదానందం, బొంగోని యాదయ్య, చెప్యాల శేఖర్, యాటే ల్లి శంకర్, దండి ఎల్లయ్య, కొత్తూరు కనకయ్య, మౌటం రవి,గోలి శ్రీనివాస్,వెల్ది మల్లేశం,వెల్ది నర్సయ్య,,పులి నర్సయ్య,కత్తి రాజశేఖర్, యాటెల్లి కనకయ్య, యాటెల్లి తిరుపతి ,ఎరవెల్లి లింగయ్య,ఎరవెల్లి నవీన్,ఎరావెల్లి ప్రశాంత్,ఎర్రబెల్లి అశోక్, యాటెల్లి శ్రీనివాస్,దున్నపోతుల నర్సయ్య, బొజ్జ అనిల్, బోదాసు నర్సయ్య, ముత్తా శ్రీనివాస్, గద్దం సతీశ్ , ఏనుగుల మల్లయ్య కు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# ఖల్నాయక్ కడియం ఖేల్ ఖతం



### స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లోఖల్నాయక్ కడియం శ్రీహరి ఖేల్ కథమని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నమ్మించి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఉన్నత పదవులు అనుభవించి ప్రభుత్వం మారగానే కన్నతల్లిలా ఆదరించిన టిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయడమే అంతిమ లక్ష్యం అని స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి కూతురు,గుంటూరు కోడలు కడియం కావ్య ను లోక్ సభ ఎన్నికల్లో ఓడ గొట్టడమే ఏకైక ఎజెండాగా పనిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ పై లేనిపోని అబాండాలు వేస్తూ అబద్ధపు ప్రచారాలతో పిట్టల దొర మాటలు మాట్లాడుతున్నాడని మండి పడ్డారు.ఎన్నికల ముందు మహిళలకు అనేక హామీలు ఇచ్చి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహిళలు ఛీ కొడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గు, శరం ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్దీ నెలల్లోనే కరెంట్ కొతలతో,వర్షాలు పడక పంటలు ఎండిపోయి పంట నష్ట పోయిన రైతులను బస్సు యాత్ర పేరుతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పరామర్శించడానికి వస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికార యంత్రాంగంలో కదలిక వచ్చి రైతులకు రైతు బందు పైసలు వేస్తున్నారని అన్నారు.ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన రైతు రుణ మాఫీ హామీ ఒట్టి మాటేనన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు కడియం రాకతో అయోమ యానికి గురౌతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కడియం శ్రీహరి చేరికతో ఇన్నాళ్లు ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన సింగపురం ఇందిరా రాజకీయ భావితవ్యం ఏంటనేది అందరి మదిలో సమాధానం లేని ప్రశ్న లుగా మేదులుతున్నాయని అన్నారు. కడియం శ్రీహరి అంటేనే మోసకారి, వెన్నుపోటుకు కేరఫ్ అడ్రెస్ అన్నారు.కడియం శ్రీహరిని నియోజకవర్గంలోని దళితుల మంతా కలిసి లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సుధీర్ కుమార్ కు ఓటు వేసి,కడియం కావ్యకు డీపాజిట్ రాకుండా చేసి,కడియం శ్రీహరికి రాజకీయ సమాధి కడతామని అన్నారు.ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టంతో శాసనసభ ఎన్నికల్లో గెలిచిన కడియం శ్రీహరి దమ్ముంటే ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలనీ అయన డిమాండ్ చేసారు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ నాయకులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్,మడ్లపల్లి సునీత, దోనికెలా రమాదేవి,మండల నాయకులు ముసిపట్ల విజయ్, తిప్పారపు మమత,తిప్పారపు రమ్య, మేకల మురళి, దుబ్బాక హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కామ్రేడ్ల స్నేహం కలకాలం కొనసాగాలి..

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఫాసిస్టు బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్ కి మద్దతు..
- బి వెంకట్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు
- మానుకోటలో మతోన్మాదులను అడుగుపెట్టనివ్వం..పోతినేని సుదర్శన్ రావు
- బలరాం నాయక్ తో కలిసి ఐదు పంచాయతీల సాధనకు కృషి చేస్తా.. తెల్లం వెంకట్రావు
- మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమికి భారీ విజయం ఖాయం..అన్నవరపు కనకయ్య
- మంత్రి సమక్షంలో నియోజకవర్గ సమస్యలను ఎక్కుపెట్టిన “మచ్చ




భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం మే 9 అక్షరం న్యూస్ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు పరిధిలో రెండు లక్షల మెజార్టీతో ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం ఖాయమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు లు స్పష్టం చేశారు.

గురువారం భద్రాచలం పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో పోరిక బలరాం నాయక్ విజయం కాంక్షిస్తూ భద్రాచలం పినపాక నియోజకవర్గాల సిపిఎం ఎన్నికల సభ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చే రీతిలో సాగింది. సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల సభలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టుల స్నేహం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. తుమ్మల రాజకీయ జీవిత ప్రారంభ దశలో సిపిఎం నేత బోడిపూడి వెంకటేశ్వర్లు చేసిన సహకారం నేటికి నేను మర్చిపోలేనని సిపిఎం సహకారంతోనే నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడ్డానని అన్నారు. కమ్యూనిస్టులతో వ్యక్తిగత జీవితంలో తనకి ఎప్పుడు విభేదాలు తలెత్తలేదని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులతో కలిసి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. ప్రధానంగా కుంజా బుజ్జి సున్నం రాజయ్య గార్లతో కలిసి భద్రాచలం నియోజకవర్గం లో గ్రామ గ్రామానికి వెళ్లానని కుంజా బుజ్జి పట్టుదలతోనే ఆనాడు శబరి నదిపై వంతెన నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. తుమ్మల హయంలో భద్రాచలం నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి మొత్తం పుంజాబుజ్జి సున్నం రాజయ్య గారి పోరాట ఫలితమేనని మరోసారి అన్నారు. సిపిఎం సిద్ధాంతాలకు కట్టుబడి భారతదేశంలో లౌకికత్వాన్ని కాపాడేందుకు బిజెపిని ఓడించడం కోసమే కాంగ్రెస్తో జతకట్టిందని అంతటి విలువలు గల పార్టీ కాబట్టే ఆ పార్టీకి సీట్లు ఉన్నా లేకున్నా విలువలతో కూడిన మర్యాదలు శాశ్వతంగా ఉంటాయని అన్నారు. మోదీ పర్యటన మొత్తం కూడా కాంగ్రెస్పై పచ్చి అబద్దాలతోనే ఆరోపణలు చేస్తున్నారని దళితులకు గిరిజనులకు మోడీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. రాష్ట్రపతిగా చేసిన రామ్నాథ్ కోవింద్ దళితులు కాబట్టే పార్లమెంటు శంకుస్థాపనకు పిలవలేదని ద్రౌపతి ముర్ము గిరిజనురాలు కాబట్టే రామ మందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని గుర్తు చేశారు. ఎన్నికలలో కమ్యూనిస్టులతో కలిసి బిజెపిని రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్ తో జతకట్టాం... బి వెంకట్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

ఫాసిస్టు బిజెపిని ఓడించేందుకే తెలంగాణ రాష్ట్రంలో 16 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్కి సిపిఎం సంపూర్ణ మద్దతు నిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బోడ వెంకట స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన మూడు దశల ఎన్నికలలో బిజెపికి ఓటమి ఖాయమని తేలిపోయిందని అన్నారు. పొరపాటున కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపడితే అధ్యక్ష సలహాలు నియంత పాలన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి పేరుతో మత రాజకీయాలకు కాలం చెల్లిందని ప్రజా సమస్యల ముందు మతం ఓడిపోక తప్పదని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిస్తే బిజెపికి మిగిలేది గుండు సున్నానేనని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి కచ్చితంగా 0 సీట్లే ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### మానుకోటలో మతోన్మాదులను అడుగుపెట్టనివ్వం...పోతినేని

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ ఫార్మేట్ పరిధిలోకి మతోన్మాదుల్ని అడుగుపెట్టనీయకుండా సిపిఎం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చెయ్యాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బలరామ నాయక్ విజయిని కాంక్షిస్తూ నిర్వహించిన సభలో పోతినేని మాట్లాడుతూ

పొత్తు ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించటం సిపిఎం కార్యకర్తలకు ఉన్న మొదటి లక్షణమని గతంలో అది అనేకసార్లు రుజువైందని పోతినేని సుదర్శన్ రావు అన్నారు. దేశంలో లౌకికవాదానికి చోటు లేకుండా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి ఈ దేశాన్ని బిజెపి చేతుల నుంచి రక్షించేందుకే ఇండియా బ్లాక్ గా ఏర్పడ్డారని అందులో భాగంగానే బలరాం నాయక్ గెలుపుకి సీపీఎం సంపూర్ణంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

### బలరాం నాయక్ తో కలిసి 5 పంచాయతీలను తిరిగి తెచ్చేందుకు కృషి చేస్తా...తెల్లం వెంకట్రావు

మొదటినుండి తమది కమ్యూనిస్టుల కుటుంబమని 2014లో సున్నం రాజయ్యని గెలిపించేందుకు తన సీటు సైతం త్యాగం చేసి సిపిఎం కార్యకర్తలాగా పనిచేసే సున్నం రాజయ్యను గెలిపించానని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం సహకారంతో బలరాం నాయక్ గెలిచిన వెంటనే ఆయనతో కలిసి ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిస్టులతో కలిసి పని చేస్తే రెట్టింపు ఉత్సాహం కలుగుతుందని ఈ ఎన్నికలలో సిపిఎం సహకారంతో కాంగ్రెస్ భారీ మెజార్టీ ఖాయమని తెల్లం వెంకటరావు ధీమా వ్యక్తం చేశారు.

### కూటమికి భారీ విజయం ఖాయం..అన్నవరపు కనకయ్య

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమికి భారీ మెజార్టీ రావడం ఖాయమని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సన్నవరపు కనకయ్య ధీమా వ్యక్తం చేశారు. బలరామ నాయక్ విజయానికి కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన సిపిఎం సభ లో అన్నవరం కనకయ్య అధ్యక్ష ప్రసంగం చేశారు. మహబూబాద్ ఖమ్మం రెండు పార్లమెంటు స్థానాలలో ఇండియా కూటమి గెలుపు తథ్యమని భారీ మెజార్టీ సాధించేందుకు కాంగ్రెస్ కమ్యూనిస్టు కార్యకర్తలు మరొక మూడు రోజులు కష్టపడి పని చేయాలని కోరారు. బిజెపి మత రాజకీయాలకు కాలం చెల్లిందని కేంద్రంలో రానున్నది లౌకిక ప్రభుత్వమేనని అన్నవరపు కనకయ్య ధీమా వ్యక్తం చేశారు.మంత్రి సమక్షంలో నియోజకవర్గ సమస్యలను ఎక్కుపెట్టిన మచ్చ బలరామ నాయక్ ఎన్నికల సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర సమక్షంలో భద్రాచలం పినపాక నియోజకవర్గం తరపున కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేయాలని కోరారు. పగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని భద్రాచలం పట్టణంలో కరకట్ట పునర్మానం చేపట్టాలని మంత్రిని దృష్టికి తీసుకొచ్చారు. భద్రాచలం పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు అందించేలాగా కృషి చేయాలని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యలను సభ దృష్టికి మచ్చ తీసుకొచ్చారు.

భద్రాచలం పినపాక సిపిఎం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న ఈ సభలో పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు డిసిసి అధ్యక్షులు పొద్యం వీరయ్య కార్యకర్తను ఉద్దేశించి రానున్న ఎన్నికలలో కలిసి పనిచేసే బలరాం నాయకుని గెలిపించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల సహకారంతో కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని పాయం పొద్దెం ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి కొలగాని బ్రహ్మాచారి సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జివిస్ శంకర్రావు మందు మీటింగ్ సిపిఎం నాయకులు నిమ్మల వెంకన్న భక్తుల వెంకటేశ్వర్లు రాములు గుడిశాల రాములు ఎలమంచిలి వంశీకృష్ణ మరణం చంద్రయ్య కొరసా చిలకమ్మ బత్తుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర రవిశంకర్ నల్లపు దుర్గాప్రసాద్ బుడగం శ్రీనివాస్ చింతిర్యాల రవికుమార్ లతోపాటు రెండు నియోజక వర్గాల సిపిఎం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాదాన్ కళాశాలలో స్వీప్ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 9 / అక్షరం న్యూస్ : ఓటు హక్కు సామాజిక బాధ్యత అని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ – 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్ తో గురువారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని షాదాన్ మెడికల్ కళాశాలలోని సిబ్బందికి ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. చదువుకున్న వారే ఓటు వేయడం లేదని, అలా కాకుండా ఈసారి ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు ని వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులను నిర్మించాలని వారిని కోరారు. అనంతరం వారిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, కళాశాల డీన్ డా. సుశీల్ పాక్యనాథన్, డా. మహమ్మద్ సిద్ధిక్ అహ్మద్ ఖాన్, జనార్దన్ రెడ్డి, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం : ప్రశాంత్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 9 / అక్షరం న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లాగే కేంద్రంలోనూ కాంగ్రెస్ గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కోఆర్డినేటర్ పీఎం ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మొగుళ్ళ రాజిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అత్తాపూర్ డివిజన్ ఎలక్షన్ కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీకి అధిష్టానానికి కట్టుబడి పని చేస్తానని ఆయన వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిద్దెల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన మందిరం గుట్టపై నుండి రామాలయం వ్యూ పాయింట్ను తిలకించిన తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం /మే 9/ అక్షరం న్యూస్ : లోవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటనలో భాగంగా ఆయన భద్రాచలం జ్ఞాన మందిరం గుట్టపై నుండి రామాలయం వ్యూ పాయింట్ను తిలకించారు దీనిలో భాగంగా ఆయన రామాలయ అధికారులతో మాట్లాడుతూ రామాలయ ఆలయ అభివృద్ధికి ఎన్ని ఇల్లులు డెవలప్మెంట్ లో భాగంగా తొలగించవలసి వస్తుందో వీలైనంత త్వరగా నివేదిక అందించాలని అలాగే రాములయ్య మాడవీధులు అభివృద్ధి కూడా మా ప్రభుత్వ హయాంలో ఖచ్చితంగా చేసి చూపెడతామని రామాలయ కళ్యాణం ప్రాంగణమైన మిథిలా ప్రాంగణంలో స్టేడియం వద్ద సోలార్ ఏర్పాటు చేయాలని సోలార్ అమర్చితే సోలార్ వలన విద్యుత్తు ఉత్పత్తి అయ్యి సామాన్య విద్యుత్తు అసౌకర్యం తగ్గుతుందని అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆయన రామాలయ్య అధికారులకు సూచించారు భద్రాచల రామాలయ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖచ్చితంగా జరుగుతుందని ఆ విధంగా చేసి చూపెడతామని దేశంలో ప్రస్తుతం అయోధ్య పేరు ఎలా వినపడుతుందో మరొక సంవత్సరంలో భద్రాచల రామాలయం పేరు దేశమంతా అదే విధంగా వినపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీనియర్ నాయకులు రసూల్ , యశోద రాంబాబు తోటకూరి రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్ల 15నెలల వేతనాలు చెల్లించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి సిఐటియు వినతి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 9 /అక్షరం న్యూస్ : ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ పోస్టుమట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు 15 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అందుకు అవసరమైన బడ్జెట్ విడుదల చేయించాలని కోరుతూ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పర్యటనకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి తేజ రమేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు ఇప్పటికే అనేకసార్లు ఐటిడిఏ అధికారులను గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కలిసి వినతి పత్రాలు అందజేసినప్పటికీ వేతనాల చెల్లింపులు అధికారులు సరైన రీతులో స్పందించడం లేదని సిఐటియు నాయకులు మంత్రికి వివరించారు 15 నెలల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేయించాలని మంత్రి గారికి సిఐటియు విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సమస్యను ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క గారికి మరియు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి తెలియజేసి సాధ్యమైనంత తొందరగా వేతనాలకు బడ్జెట్ విడుదల చేయించి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించాలని సిఐటియు మంత్రిని కోరింది తప్పనిసరిగా జీవో నెంబర్ 60 అమలకు కృషి చేస్తామని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిని కలిసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా కోశాధికారి జి పద్మ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ తదితరులు ఉన్నారు

తెలగవరం గ్రామంలో హస్తం గుర్తుపై ఓటు వేసి రఘురాం రెడ్డి ని అత్యధిక

## మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించిన జిల్లా యువజన నాయకులు అడపా అనిల్



ఖమ్మం/ తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో డాక్టర్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాను సారంతో ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి, రామ సహాయం, రఘురాం రెడ్డి విజయం ఆకాంక్షిస్తూ, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం అనే,నినాదంతో గురువారం తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన నాయకులు, అడపా అనిల్ మాట్లాడుతూ రఘురాం రెడ్డి ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాసరావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, కాళోజి, బుజ్జి బాబు, ప్రకాష్, మస్తాన్, సత్యం, అచ్చారావు, బుజ్జి, మరియు గ్రామ కాంగ్రెస్, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఆటో కార్మికుల చెంతకు కాంగ్రెస్ నేతలు



కార్మిక న్యాయం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో న్యాయ్ సూత్రాలనం వివరించిన

నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ,మాజీ గ్రంధాల చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి ...

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మే 9/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఏన్నికలలో భాగంగా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా, బలరాం నాయక్ ని ఏంపింగా గెలిపించేందుకు ఆటో కార్మికులు, వ్యాపారస్తులు వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ న్యాయ సుత్రాలు కరపత్రాలు పంపిణిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి బలరాం నాయక్ హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మోజార్టీతో గెలుపించవల్సిందిగా కోరితు తెల్లం వెంకట్రావు మాజీ గ్రంధాలయ చేర్మెన్ బోగాల శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారాని నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల ప్రచారంలో....బొలిశెట్టి రంగారావు, తాంద్ర నరసింహారావు, ఎసిసెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,అన్నెం రామిరెడ్డి, షాబీర్ భాష, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,ఇందుల రమేష్, కురిసేటి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,బొంత రమణ,తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూప దేవి, పద్మ ప్రియా,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన 500 మంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

**భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో వివిధ పార్టీల నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ చేరికలు...**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 9 /అక్షరం న్యూస్ : పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు , డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు..నియోజకవర్గం లో 500మంది నాయకులు, కార్యకర్తలు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , డిసిసి అధ్యక్షులు శ్రీ పోదాం వీరయ్య చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన వారిలో కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రజీనికాంత్, అరికెల తిరుపతిరావు, తాళ్ల రవికుమార్, కూరపాటి ప్రసాద్ రాజు, కొప్పుల శ్రీను, కాపుల శ్రీను, బండారు కృష్ణ, క్రాంతి, ఫయాజ్ మరియు మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతీ, పిట్టల లక్ష్మీకాంతం,కేతినేన మాజీ ఎంపీటీసీ సుజాత , కాసింబి, మైధిలిబి, విజయలక్ష్మి, శారద, రసూల్ బి, మరియుఅనేకమంది మహిళా నాయకులు జాయిన్ అయ్యారు...ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ నాయకులు ఎస్.కె రసూల్, తోటకూరల రవి శంకర్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిర్యాల రవికుమార్, యశోద రాంబాబు, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,అడబాల వెంకటేశ్వర్లు మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, సరెళ్ళ నరేష్, చుక్క సుధాకర్, చింతాడి చిట్టిబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అలీం, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చింతిర్యాల సుధిర్, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదిప్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, రాజేష్ , రామకృష్ణ, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు...

## వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కాన్వాయ్ ని ఎఫ్ ఎస్ టి బృందం సభ్యులు తనిఖీ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మే 9/ అక్షరం న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీ బృందాలు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని భద్రాచలం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు అన్నారు.గురువారం నాడు కూనవరం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ లో ఎఫ్ ఎస్ టి బృందాలు వాహనాలను తనిఖీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కాన్వాయ్ ని ఎఫ్ ఎస్ టి బృందం సభ్యులు తనిఖీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. చెక్పోస్టులలో విధులు నిర్వహిస్తున్న వివిధ బృందాలు ప్రత్యేకమైన నిఘాతో ప్రతి వాహనాన్ని పరిశీలించడం జరుగుతుందని ఎన్నికల నియమా నిబంధనలను తప్పకుండా పాటించి వారి యొక్క ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నారని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఏఈఓ వేల్పుల శ్రీనివాస్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించాలని...



**రంగం బంజర్ గ్రామంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ..హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం...**

ఖమ్మం/ తల్లాడ మే 9 ( అక్షరంన్యూస్)తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి దేవరపల్లి శ్రీను ధర్మసోత్ దశరథ్ నాయక్ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల పంచుతూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి. రామ సహాయం రఘురామిరెడ్డి ని హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్మూరి. సత్యనారాయణ. దేవరపల్లి.రామకృష్ణ. అడపాల.విజయ్ బాబు.తుదేడి. పిచ్చయ్య. షేక్ ఇలియాజ్.గాజుల వీరరాఘవులు. పగడాల. రవీందర్ రెడ్డి. శీలం కృష్ణారెడ్డి విలప్రోలు. ఉమేష్ పుచ్చకాయల. నరేష్. మడిపల్లి వసంతరావు కంచి పోగు.రాజారావు. తాటి. అప్పారావు .తాటి లక్ష్మి. అడపా. గంగరాజు. వడ్లమూడి. లక్ష్మయ్య. బురిగొల్ల మల్లయ్య. అడపాల. రాములు. కోమ్మినబోయిన నరసింహారావు. పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన కొండూరి గాంధీ బాపు

- **నాగంపేట్,మల్లు పల్లె,సముద్ర లింగాపురం ఉపాధి హామీ కూలీలతో కొండూరి గాంధీ బాపు**
- **కూలీలకు అల్పాహారం,మజ్జిగ,కూల్ డ్రింక్స్ అందజేత**



రాజన్న సిరిసిల్ల/గంబిరావుపేట/మే 9 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపురం గ్రామానికి చెందిన సింగసముద్రంలో.నాగంపేట, మల్లుపల్లి, సముద్ర లింగాపురం ఉపాధి హామీ కూలీలతో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ పార్లమెంటు కో - ఇన్చార్జి కొండూరి గాంధీ బాపు తెలిపారు,కొండూరి గాంధీ బాపు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని,దళిత బంధు పేరుతో దళిత ప్రజలను మోసం చేశారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని స్థలం లేని వారికి కూడా లక్ష రూపాయలతో స్థలం కొనుగోలు చేసి ఇస్తుందని తెలిపారు,పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని, అన్ని వర్గాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారో, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు మంచి ఫలితాలను అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపి కూలీలకు అల్పాహారం, మజ్జిగ, కూల్ డ్రింక్స్ అందజేశారు .ఈ కార్యక్రమంలో నాగంపేట ఎంపిటిసి మెర్గు నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి పటేల్, భూమరాజం,సామలేటి రాజేందర్ సినియర్ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల ఇంటింట ప్రచారం



కరీంనగర్ /చిగురుమామిడి/ మే 09 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతపూల నరేందర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేలిచాలా రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది, రైతుల కోసమే కొట్లాడుతుంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, చింతపుల సాయిన్న,అందే సురేష్, రాజేందర్, ఎండీ. చాన్ పాషా, అందే సదానందం, మహమ్మద్ బాబుమియ, ప్రశాంత్, కుట్ల చంద్రయ్య, మల్లయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నేస్తం..

**ఆర్ఆర్ఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి .. నాగేశ్వరరావు**



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం పార్లమెంట్ , సత్తుపల్లి నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ అధ్యక్షతన వామపక్షాలు బలపర్చిన ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహయం రఘురాం రెడ్డి విజయం కోసం ఇంటింటా ప్రచార కార్యక్రమములో భాగంగా తల్లాడ మండలం, వెంగన్నపేట గ్రామం హరిజనవాడ లో మళ్ళీడి కోటేశ్వరరావు నాయకత్వంలో ఎక్కిరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీజేపీ మతం చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తుందని, బీజేపీ బీ పార్టీగా ఉన్న బీఆర్ఎస్ కు బుద్ధి రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎక్కిరాల వీరయ్య , ఎక్కిరాల శ్రీనివాసరావు ,ఎక్కిరాల వాసు , నారపోగు సుందర్ రావు, బూరగుమ్మల తిరుపయ్య,ఎక్కిరాల రవి కుమార్, తెళ్ళురి రవి తదితరులు పాల్గొన్నారు.

## మా మైనారిటీల మద్దతు మీకే..



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లింల పక్షపాతి అని, ఈసారి ఎన్నికల్లో తమ మద్దతు అంతా కాంగ్రెస్ పార్టీకే అని ముస్లిం మైనారిటీలు ప్రకటించారు. గురువారం తుమ్మలగడ్డ మజీద్ వెనక వీదిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మైనార్టీ జిల్లా నాయకులు ఎస్ కె. మియా భాయ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలివచ్చారు. లోక్ సభ అభ్యర్థి రామ సహాయ%శీ% రఘురాం రెడ్డి అక్కడికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అండగా ఉంటామని అభయమిచ్చారు. మియా భాయ్ ఆధ్వర్యంలో.. ముస్లిం మత పెద్దలు, యువకులు రా%శీ% రెడ్డిని కలిసి.. భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.

## చెన్నారం నుంచి పలువురు కాంగ్రెస్ లో చేరిక..

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రసాద్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి: మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. గురువారం ఖమ్మం లో వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో కొన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరిస్తుందని, ఎన్నికల కోడ్ తర్వాత పూర్తిగా అమలు చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థి గ్రామ రామ సహాయం రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో..:మాజీ సొసైటీ చైర్మన్ మానుకొండ లక్ష్మణరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్ల సైదులు, నాయకులు కోడిరెక్క బాబు తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

**లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీని కండువా కప్పిన మంత్రి పొంగులేటి..**



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం : వివిధ పార్టీలకు చెందిన అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి పొంగులేటి సమక్షంలోగురువారం చేరారు. ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి మండల జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, ప్రశాంతినగర్ ఎంపీటీసీ ముక్కెర శిరీషాలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మైనారిటీ నాయకులు, సీనియర్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.09 అక్షరం న్యూస్‌బీ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం పట్టణ మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు కూలిలైన్ ఏరియాలో మాజీ కౌన్సిలర్ ఆకుల సుధాకర్, ఆకుల రాధిక ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది రామా సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ శీను, డాడీ , ఉప్పు రాజేష్, సౌమిత్ రెడ్డి, ప్రశాంత్, గిరి వరుణ్ తేజ్, దేవులపల్లి మధుకర్, దాసరి సతీష్, జి.సాంబ, భాస్కర్ , ఎం.ప్రభాకర్, ఏ.నరసింగరావు, ఎడ్ల ప్రభాకర్, డి.నాగేశ్వర రావు, నవీన్, కిషోర్, గంగా, నిలం శివ , ఎల్.రాజు, కుషాల్, వెంకట్, శ్రీకాంత్ , హైమద్, అర్జున్, శేఖర్ , సుగుణ, పద్మా, రమా, భాగ్య, లింగమ్మ, సాయమ్మ, వరలక్ష్మి, విజయ, స్రవంతి, సుకన్య, నరసమ్మ, లక్ష్మి, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవు..





- కేసీఆర్..12 సీట్లలో ఎలా గెలుస్తా అంటున్నావ్ ?
- ఈసారి పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుద్ది
- కేంద్రం బిచ్చమేస్తోందా కిషన్ రెడ్డి..?
- మధిర, ఎర్రుపాలెం ప్రచార సభల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మహిళలకు త్వరలోనే రూ.20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తాం: భట్టి
- రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

మధిర/ఎర్రుపాలెం:రాష్ట్రంలో 12 స్థానాల్లో బీఆర్ ఎస్ గెలుస్తుందని కేసీఆర్ అంటున్నారని.. విజయం సాధించడం కాదు.. కనీసం డిపాజిట్లు కూడా దక్కవని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ..గురువారం రాత్రి ఎర్రుపాలెం, మధిరలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రోడ్డు షో నిర్వహించి, ప్రధాన కూడళ్లలో ప్రసంగించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలను విస్మరించారని, కనీసం బాగోగులు కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు కర్ర చేతబట్టి... కపట నాటకాలు ప్రదర్శిస్తూ బస్సు యాత్ర చేస్తున్నారని, మళ్లీ కర్రు కాల్చి వాత పెట్టాల్సిందేనని అన్నారు.

### ఆయన ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమో.. నోరా.. డ్రైయినేజా?

కేసీఆర్ ఫా%శీ% హౌస్ మత్తులో ఉండి.. ఇంకా తానే ముఖ్యమంత్రి అని భ్రమలో ఊగుతున్నాడని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కపట ప్రేమతో ఖమ్మం వచ్చి ప్రజలతో మాయ మాటలు కలిపే కుట్ర చేస్తున్నాడని తెలిపారు. కేసీఆర్ నోరు తెరిస్తే అదొక డ్రైయినేజీ అని, అడ్డూ అదుపు లేకుండా విమర్శలు చేస్తున్నాడాని అన్నారు.

ఇంకొక్క రోజే ఉంది.. ప్రజలారా మీరే కీలకం

ఎల్లుండి శనివారంతో ప్రచారం ముగుస్తుందని, ప్రజలారా పల్లెల్లో ముమ్మర ప్రచారం చేయాలని, మీరే మంత్రులుగా మరింతగా కృషిచేసి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీని అందించాలని కోరారు.

### పదేళ్లలో బీజేపీ.. గాడిద గుడ్డిచ్చింది

బీజేపీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి అన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని, పన్నుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు తీసుకుని.. నామమాత్రంగా రాష్ట్రాన్ని కేటాయించాలని తెలిపారు. మీరు ఏమైనా బిచ్చం వేస్తున్నారా..? అని ప్రశ్నించారు. రఘురాం రెడ్డి గెలిచాక.. ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్స్ప్రెస్ ను నిలుపుదామని అన్నారు.లిమహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తాం: డిప్యూటీ సీఎం భట్టిలి

మహిళలందరూ ఆర్థికంగా నిలదొక్కుకునేలా.. ఏడాదికీ రూ.20 వేల కోట్ల చొప్పున.. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక.. ఈ ప్రక్రియ మొదలవుతుందని ప్రకటించారు. ఎర్రుపాలెంలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని అన్నారు. వాటి రైతుల కోసం ఇందిరమ్మ డెయిరీ పనులు మొదలయ్యాయని అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొద్ది కాలంలోనే ఎంతో చేశామని అన్నారు. బీఆర్ఎస్ పాలకులు .. ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని.. దాన్ని సరిదిద్దుతూ.. ఉద్యోగులకు వేతనాలు అందజేస్తూ.. ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల్లో రఘురాం రెడ్డికి తనకంటే రెట్టింపు మెజారిటీ అందించాలని కోరారు.

# ఈసారి మోదీ వస్తే ఇక ఎన్నికలు ఉండవు..

- రాజ్యాంగాన్ని ఎత్తివేసి నియంత పాలన చేస్తాడు..
- సబ్బండ వర్గాలు అవస్థ పడతాయి..
- కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు
- అంతా కృషి చేద్దాం ..
- మిర్చి యార్డులో కార్మిక, వ్యాపార సమ్మేళనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- ఓటు అనే బ్రహ్మాస్త్రంతో.. రాహుల్ ను ప్రధాని చేద్దాం: రేణుకా చౌదరి
- బీఆర్ఎస్ చేసిందేమీ లేదు: రఘురాం రెడ్డి



ఖమ్మం/ తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఈ లోకసభ ఎన్నికల్లో పొరపాటున మోదీ గనక మళ్ళీ అధికారంలోకి వస్తే.. దేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని, రాజ్యాంగాన్ని ఎత్తివేసి ఆయన నియంతలా వ్యవహరిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. గురువారం మిర్చి మార్కెట్ సమీపంలోని ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్మిక, వ్యాపారుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.

ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించడమే పరిరక్షణ మార్గం అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి దిక్సూచి లా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకొస్తారని విమర్శించారు. అందరికీ ఇళ్లు, అర్హులకు ఉద్యోగాలు, రైతులకు మూడింతల మద్దతు ధర అంటూ మోడీ అధికారంలోకి వచ్చి ఇవేమీ ఆచరణలో పెట్టలేదని తెలిపారు. ఢిల్లీలో సుదీర్ఘకాలం నిరసన తెలిపినా రైతులపై కనికరం కలగలేదని, వందలాది మంది చనిపోయారని అన్నారు. బీసీ కులగణన చేపట్టి, అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ కు వామ పక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నాయని, రాష్ట్రంలోనే ఖమ్మం ఎంపీ స్థానం అత్యధిక మెజారిటీ సాధిస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని..:లి

లిరేణుకా చౌదరి దేశ ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. ప్రజలు చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. ముస్లింలకు హిందువుల తాళిబొట్లు తీసి ఇస్తారని ప్రచారం చేస్తున్నారని, బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చి వేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దక్కట్లేదని, కనీసం సంతాన బాధ్యతలు చూడని మోదీకి మన కష్టాలు ఎలా అర్థమవుతుందని విమర్శించారు. బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చివేద్దామని అన్నారు.

### రూ.7లక్షల కోట్ల అప్పుల భారం వేసి కేసీఆర్ పోయిండు..: రఘురాం రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై పెనుభారం వేసి పోయాడని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని, ప్రజాసేవ చేసుకుంటానని తెలిపారు.

లిఅతనొక మహమ్మారి..:తీన్మార్ మల్లన్నలి

నల్లధనం తీసుకొస్తా అని తేలేదని, రెండు కోట్ల ఉద్యోగాలని ఉన్నవి పీకాడని తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మహమ్మారిలా తయారయ్యాడని, వామపక్షాలతో కలిసి నిలువరిద్దామని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ అక్రమ కేసులతో జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ భూ స్థాపితమై%శీ%ది..: పొంగులేటి ప్రసాద్ రెడ్డి

బీఆర్ఎస్ పనైపోయిందని, దానికి ఓటు వేస్తే మునిగిపోయినట్లేనని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకంటే మించి ఎన్నికల్లో రావాలని, రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సభాధ్యక్షులు వెలిశాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంత రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్ ఉపేందర్, మాజీ కౌన్సిలర్ బాలగంగాధర్ తిలక్, జానీ మియా, ఎండీ. ముస్తఫా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం..

- పలుచోట్ల ఆత్మీయ సమ్మేళనాలు..
- సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయితో కలిసి ఓట్ల అభ్యర్థన ...



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

తల్లాడ: కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం తల్లాడ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చెన్నూరు, కలకోడిమ, కుర్నవల్లి, పాత పినపాక, తల్లాడ, మల్లారం గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, విద్య, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. బీఆర్ ఎస్, బీజేపీ లు జన సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు. పదేళ్ళు పాలించినప్పటికీ ఏమీ చేయలేదని అన్నారు. వాళ్ల దోచుకోవడమే సరిపోయిందని, కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పుల భారం వేసి పోయాడని అన్నారు. బీజేపీ రాములోరి పేరిట రాజకీయాలు చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చకొడుతోందని అన్నారు. ప్రజా సేవ చేయడం కోసం పోటీ చేస్తున్నానని, ఒక అవకాశం ఇచ్చి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాకంటే ఎక్కువ మెజారిటీ అందించాలి..

ఎమ్మెల్యే రాగమయిఅసెంబ్లీ ఎన్నికలప్పుడు తాను పోటీ చేయగా.. నియోజకవర్గ ప్రజలు ఎంతగానో ఆదరించి, మంచి విజయాన్ని అందించారని.. అంతకు మించిన మెజారిటీని ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. కొద్దికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ఎన్నికల కోడ్ ముగిశాక మిగతా పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటించి రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు పసుమర్తి చందర్ రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పసుమర్తి మోహన్ రావు, మాచర్ల భారతి, మాదాల వెంకటేశ్వర్, శ్రీ రామ్ సుమంత్, రామారావు, నారపురెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాస్, కృష్ణారెడ్డి, చంపసాల వెంకట్, ఏనుగు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళకు బిగ్ షాక్..

- కాంగ్రెస్ గూటికి కందాళ రైట్ హ్యాండ్..
- బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ
- కండువా కప్పి స్వాగతం పలికిన పొంగులేటి



ఖమ్మం/ తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

కూసుమంచి : పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. ఆయన రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా , ఈ రోజు ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 24 గంటలు కరెంటు అందించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం

**కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ ను గెలిపించాలి టిజిబికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: కాపు కృష్ణ**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.09/ అక్షరం న్యూస్‌బీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో 24 గంటలు కరెంటు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎప్పుడు కరెంట్ ఉంటాదో పోతదో చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని టిజిబికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. కొత్తగూడెం పరిధిలోని 6వ వార్డులో నిర్వహించిన ప్రచారకార్యక్రమంలో పాల్గొన్న కాపు కృష్ణ మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. 18సంవత్సరాలు నిండిన మహిళలకు 2500రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆవిషయాన్ని మరిచినట్లు నటిస్తొన్నారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు. ఎండి గౌస్, షరీఫ్,ఎం. డి. కాజా బక్ష, సమీ, సుందర్ పాసి, తిరుపతి రాజు, కార్తీక్, సత్యనారాయణ, రహీం, యాకూబ్ వార్డు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో అడ్మిషన్లు ప్రారంభం ప్రిన్సిపాల్ హైగ్రీవ్



మద్నూర్ /మే 09 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని సెట్ రామ్ ప్రసాద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కావడం జరిగిందని కళశాల ప్రిన్సిపాల్ హైగ్రీవ్ తెలిపారు. తేది మే 09 నుండి అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణైనా విద్యార్థులు ఇంటర్ నెట్ మార్కు మెమో తీస్కోవచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు. ఈ కళశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎంపిసి, బైపీసీ, సిఈసి, గ్రూప్ తెలుగు మీడియం తో పాటు ఇంగ్లిష్ మీడియం లలో ప్రవేశలు పొందవచ్చునని తెలిపారు. మరిన్ని సమాచారం కొరకు నేరుగా ప్రభుత్వ జూనియర్ కళశాలకు వచ్చి సమాచారం తెలుసుకోవలన్నారు. మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల బృందం సభ్యులు అన్ని సబ్జెక్టులకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రవేటు కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంటర్ మీడియాట్ పుస్తక జ్ఞానం తో పాటు విద్యార్థులకు పోటీతత్వ పరీక్షలకు సిద్ధం అయ్యే విధంగా ప్రణాళికలు, సూచనలు, సలహాలు ద్వారా విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చేదిద్దే విధంగా లెక్చరర్లు సహాకారం అందిస్తారని తెలిపారు. ప్రవేటు కళాశాల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అడ్మిషన్లు చేర్పించాలని కోరారు.


## ములుకనూరు సొసైటీ కి ఉత్తమ విత్తన నాణ్యత అవార్డు

హనుమకొండ/భీమదేవరపల్లి/మే 09(అక్షరం న్యూస్):

మొక్కజొన్న విత్తన ఉత్పత్తి లో, విత్తన ప్రమాణాలు పాటించి మేలైన విత్తనాలు తయారు చేస్తున్న ముల్కనూర్ సొసైటీకి ఉత్తమ విత్తన నాణ్యత ప్రమాణాలు పాటించే సొసైటీగా అవార్డు దక్కింది. ఈ అవార్డును గురువారం హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేజ్ రీసర్చ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 67 వ మొక్కజొన్న యాన్యువల్ వర్క్ షాప్ సమావేశంలో ఐ ఐ ఎమ్ ఆర్ డైరెక్టర్ హెచ్ ఎస్ జార్జ్ ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు సొసైటీ వ్యవసాయ అధికారి స్వామి రావు, ఆదర్శ రైతులు జిమ్మల భీమ్ రెడ్డి, చీకట్ల రాజయ్యలను శాలువాతో సత్కరించి, అవార్డును అందించారు. భారతదేశంలో 20 రకాల హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు ములుకనూరు సొసైటీని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ డీకే యాదవ, డాక్టర్ ఎస్ కే ప్రధాన్, డాక్టర్ టి ఆర్ శర్మ, డిడి జి క్రాప్ సైన్స్ డాక్టర్ రమేష్ కుమార్, నోడల్ ఆఫీసర్ సంఘ సహాయ వ్యవసాయ అధికారి ముప్పు సాయికిరణ్ పాల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన..వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 100 కుటుంబాలు చేరిక..**



ఖమ్మం/వైరా మే 9 (అక్షరంన్యూస్)

వైరా మండలం గన్నవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు గన్నవరం ఎంపీటీసీఎర్రమల సౌజన్య, ఎర్రమల రవీందర్ రెడ్డి, శీలం కృష్ణారెడ్డి శీలం వెంకటరామిరెడ్డి ,కోరే కృష్ణ ,కోరే సత్యనారాయణ మాజీ సర్పంచ్ కోరే వెంకటేశ్వర్లు, ఎస్ కే మీరా బలవంతం కృష్ణ, కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. మతతత్వ బిజెపిని ఓడించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు సీతారాములు, నాయకులు దాసరి దానియేలు , కట్ల రంగారావు,దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, బోళ్ల గంగారావు,గుగులోతు రాము మట్టూరి కృష్ణరావు, శీలం వెంకటరామిరెడ్డి, దర్జీ చెన్నారావు ,కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పల్లపు కొండలు, పొట్లపల్లి శీను , ఎస్కే సైదా , ఎన్నో వెంకట కోటారెడ్డి, బండి వెంకటి ,శీలం చెన్నారెడ్డి , కారుమంచి జమాలయ్య,ఎస్ కే రఫీ పసుపులేటి, గుత్తా రామారావు, కోట ఎలీషా , శీలం నాగిరెడ్డి, కారుమంచి లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్



మద్నూర్ /మే 09 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ (మిలాన్ ) కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మండల అధ్యక్షులు డి. సాయిలు (డి. యస్ ) తెలిపారు. గురువారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా వచ్చి బి. యస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ప్రజ్ఞకుమార్ తో పాటు మద్నూర్ మాజీ ఎంపీటీసి కర్రేవార్ రాములు, శంకర్, తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో స్వాగతం పలికారు. పార్టీలో చేరిన ప్రజ్ఞకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు తన వంతు పూర్తి స్థాయి సహాకారం అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ పార్టీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగారావేయడం జరుగుతుందని తెలిపారు. యావత్ దేశ ప్రజలు రాహుల్ గాంధీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడం జరుగుతుందని తెలిపారు. జహిరాబాద్ ఎంపీ గా సురేష్ షేట్కార్ రెండవ విజయంలో ఉమ్మడి మండలాల కార్యకర్తలు కలిసి కట్టుగా అన్ని వర్గాల యొక్క ఆశీర్వాదం తో ఎంపీ గా సురేష్ షేట్కార్ ను భారీ మెజారిటీతో గెల్పించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ములుకనూరు సొసైటీ కి ఉత్తమ విత్తన నాణ్యత అవార్డు




హనుమకొండ /భీమదేవర పల్లి/ మే 09(అక్షరం న్యూస్):

మొక్కజొన్న విత్తన ఉత్పత్తి లో, విత్తన ప్రమాణాలు పాటించి మేలైన విత్తనాలు తయారు చేస్తున్న ముల్కనూర్ సొసైటీకి ఉత్తమ విత్తన నాణ్యత ప్రమాణాలు పాటించే సొసైటీగా అవార్డు దక్కింది. ఈ అవార్డును గురువారం హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేజ్ రీసర్చ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 67 వ మొక్కజొన్న యాన్యువల్ వర్క్ షాప్ సమావేశంలో ఐ ఐ ఎమ్ ఆర్ డైరెక్టర్ హెచ్ ఎస్ జార్జ్ ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు సొసైటీ వ్యవసాయ అధికారి స్వామి రావు, ఆదర్శ రైతులు జిమ్మల భీమ్ రెడ్డి, చీకట్ల రాజయ్యలను శాలువాతో సత్కరించి, అవార్డును అందించారు. భారతదేశంలో 20 రకాల హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు ములుకనూరు సొసైటీని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ డీకే యాదవ, డాక్టర్ ఎస్ కే ప్రధాన్, డాక్టర్ టి ఆర్ శర్మ, డిడి జి క్రాప్ సైన్స్ డాక్టర్ రమేష్ కుమార్, నోడల్ ఆఫీసర్ సంఘ సహాయ వ్యవసాయ అధికారి ముప్పు సాయికిరణ్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర పోలీసు బలగాల కవాతు



జ్యోతి నగర్ మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గురువారం సాయంత్రం గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ అజయ్ బాబు,ఎన్ టి పి సి ఎస్సై టి.ఉదయ్ కిరణ్ ,రామగుండం ఎస్సై ఎస్ సతీష్ ఎన్టిపిసి పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర బలగాల యుక్తంగా ఎన్టిపిసి లోని మేడిపల్లి నుండి టి టి ఎస్ గేట్ మోటార్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ వరకు వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసిపి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లో ప్రజలందరూ సహకరించాలని, ఎవరైనా ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన.. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా



ఖమ్మం /తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమీషనర్ షఫీ ఉల్లా గురువారం జిల్లాలో పర్యటించి, ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కొణిజర్ల మండలం చిన్న గోపతి, పెద్ద మునగాల గ్రామపంచాయితీల నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్నా చెరువుల పూడికతీత పనులను పర్యవేక్షించి, కూలీలతో మాట్లాడారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామపంచాయితీ నందు నర్సరీ పనులను తనిఖీ చేశారు. ఎర్రుపాలెం మండల కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులుతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం మండలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కొరకు ఎంపిక చేసిన ప్లాస్టిక్ వెస్ట్ మెనేజ్మెంట్ యూనిట్ బిల్డింగ్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, అదనపు డిఆర్డీఓ (ఇజిఎస్) బి. శిరిష, ఏపిడి సి.హెచ్. శ్రీనివాసరావు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఇ.జి.యస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి లో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుక



పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం

చొప్పదండి/ కరీంనగర్,మే 09 (అక్షరం న్యూస్ )

తెలంగాణా రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా చొప్పదండి పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్ద%శీ% తిరుపతి గౌడ్, మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కడియంకు పతనం తప్పదు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మే 9 : పార్లమెంట్ ఎన్నికలతో కడియం కుటుంబానికి రాజకీయ సమాధి తప్ప దని, కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ప్రజ లంతా సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ ఇన్ చార్జ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి అన్నా రు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపుకోసం గురువారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏఒక్కటీ నెరవేర్చలేదన్నారు, ఎమ్మెల్యేగా గెలిచిన కడియం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణ ఉద్యమ బిడ్డ వరంగల్ బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలిపించేందుకు కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని కోరారు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని, నా రెండు కళ్ళలో ఒకటి జనగామైతే, రెండవది స్టేషన్ ఘన్పూర్ అన్నారు, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మవద్దని వారు అన్నారు, ప్రజలు కెసిఆర్ వైపే ఉన్నారని ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ డంకా మోగించడం ఖాయమని వారన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బానోతు శారద, క్లస్టర్ ఇంచార్జ్ గూడ కిరణ్ కుమార్, నాయకులు దేవర యాకయ్య, అన్వేష్, మహమ్మద్ రహీం, ఇ మ్మడిశెట్టి రఘు, మహమ్మద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలంటే..

**హస్తం గుర్తుకే ఓటేసి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించండి ...**

**డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్**



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ తెచ్చి పెట్టిన మనమంతా, పార్లమెంటు ఎన్నికలలో కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి, ఇందిరమ్మ రాజ్యమును మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని, పోరికబలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండారెడ్డి చెరువు, రాయగూడెం, చాకిరేవు కుంట మరియు ఇతర ప్రాంతాల వద్ద ఉపాధి హామీ పథకం కింద పనిచేయుచున్న ఉపాధి హామీ కూలీలను మల్లి బాబు యాదవ్ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. మనదేశంలో మొదటిసారిగా ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, 108 ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం, 60 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం, లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, ఈరోజు ఉపాధి హామీ పనికి కనీసం 400 రూపాయలు పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు ఏదైతే హామీలు ఇచ్చారో ముఖ్యంగా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల లోపు ఫ్రీగా కరెంటు, రైతులకు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు లాంటి పథకాలు గతంలో ఎవరూ చేయని విధంగా కాంగ్రెస్ మాత్రమే చేస్తుందని, పేరుకే గొప్పలు చెప్పుకొని ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ ను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి భద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు,బానోత్ నరసింహ నాయక్, ధరావత్ అనురాధ, పాటిబండ్ల ప్రసాద్, వేముల బుచ్చాలు, చల్ల నాగేశ్వరరావు దొడ్డ నాగేశ్వరరావు, బత్తుల వీరబాబు పల్లె ఉపేందర్ దేరంగుల తిరపయ్య మేకల మల్లికార్జునరావు, తురక బిక్షం రాయల నాగ శంకర్ రాయల వెంకన్న, లక్ష్మీన ర్స్, మరియు ఉపాధి హామీ కూలీలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కురుమ యాదవుల అభివృద్ధి జరగాలంటే...

- **ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే ...**
- **కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలి**
- **డిసిసిబి డైరెక్టర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబుయాదవ్,**
- **సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం యాదవ్**



ఖమ్మం/తల్లాడ మే 9 (అక్షరంన్యూస్)

కురుమ యాదవులను గొర్రెల సంఘాలుగా గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఎన్సిడిసి స్కీం ద్వారా రుణాలు మంజూరు చేసింది, ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం కల్పించింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియా ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వమే నని, గత పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ కురుమ యాదవులను నమ్మించి మోసం చేయడం జరిగిందని, కురుమ యాదవులు చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సిపిఎం ముదిగొండ మండల పార్టీ కార్యదర్శి బట్టు పురుషోత్తం పిలుపునిచ్చారు. గురువారం ముదిగొండ మండలం కురుమ యాదవ సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరంగా మారిన మతోన్మాద బిజెపి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అరాచకం ను ఎండగట్టాలంటే, ఇండియా కూటమిలోని కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని, అభిప్రాయం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ బిజెపికి బీ టీమ్ గా వ్యవహరిస్తుందని, ఇప్పుడిప్పుడే ఒక తాటిపైకి వస్తున్న బీసీ కులాలను విభజించు పాలించు విధానంతో కెసిఆర్ కులాల మధ్య చిచ్చు పెట్టాడని, ముఖ్యంగా ఎంతో చైతన్యవంతమైన మన ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా, ఐక్యంగాఉన్న యాదవ సంఘలో చీలికలు తెచ్చి,ప్రయోజనం పొందు దామనుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఘోర పరాజయం చూసిందని, విమర్శించారు. తెలంగాణ రాకముందు కమ్యూనిస్టుల ఎజెండాయే మా అజెండా అని నమ్మబలికి ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా మోసం చేయటం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎన్సిడిసి పథకం ద్వారా 5000 కోట్ల రూపాయలు తెచ్చి, ఎస్ ఆర్ డి పి స్కీం కు మళ్లించి తెలంగాణలో 50 లక్షల మంది ఉన్న కురుమ యాదవ జనాభాలో కేవలం మూడు లక్షల మందికి ఇచ్చి, అధికార పార్టీ రాజకీయ నాయకుల దళారీలు కుమ్మక్కై ఏ విధంగా మోసం చేయబడ్డామో మనందరికీ తెలుసు అని, మాట తప్పని మన కులానికి మచ్చ తెచ్చి పెట్టిన కెసిఆర్ ను ఎట్టి పరిస్థితులలో నమ్మవద్దని, మళ్లీ కురుమ యాదవుల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, బిజెపి గెలిస్తే భారతదేశం పెను ప్రమాదంలో పడనున్నదని, ప్రజాస్వామ్యం ఖూనీ, పెద్ద నోట్ల రద్దు, రాఫెల్ కుంభకోణం, పెరిగిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు దేశాన్ని అగాధంలోకి నెట్టి వేస్తుందని, అలాంటి బిజెపి ను, బిజెపికి సహకరిస్తున్న బి ఆర్ ఎస్ ను ఓడించికాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపోతురాజు పురుషోత్తం, వాకదాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు, మీగడ శ్రీనివాసరావు, కంచ గట్టు రవి, కాంసాని రవి కాం సాని అచ్చయ్య, బట్టు రాజు అమరబోయిన నరేష్ అమరబోయిన చంద్రయ్య, చెన్ను అంజయ్య, చిలకల రామకృష్ణ, చిర్రా లింగయ్య చిలకల కొండయ్య, మెట్టల గురవయ్య మాదాల శ్రీను, మరియు సిపిఎం సానుభూతిపరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్

రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్ రత్నాపూర్ పరిధిలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ఐటీ శాఖ మంత్రి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో వారి సలహా సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల ఓ బి సి అధ్యక్షులు బండారి సదానందం ప్రచారం నిర్వహించినారు. ఈ ప్రచారంలో బండారి సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ, ఐదు గ్యారంటీ అమలవుతున్నాయని, మిగిలిన ఒక గ్యారెంటీ పథకం మరియు కొత్త పథకాలు ఎలక్షన్ కోడ్ ముగియగానే రైతులందరికీ ఆగస్టు నెలలోపుల రెండు లక్షల రుణమాఫీ అవుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రచార ఆర్భాటాలు ఎక్కువ,ప్రజలకు అందిన ప్రభుత్వ ఫలాలు తక్కువ అని,విసిగి వేసారిన ప్రజలు కెసిఆర్ కుర్చీని గద్దె దింపిన%శీ%. ఈ 10 సంవత్సరముల కేంద్రం పరిపాలనలో ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేట్ పరం చేసినారు. బడా పరిశ్రమలు అయిన రైల్వేలు ఎయిర్లైన్స్ ఎల్ఐసి వంటి పరిశ్రమలు బడా పారిశ్రమల వేత్తలకు అంకితం చేసినారు. మోడీని కూడా గద్దె దించాల్సిన అవసరం చాలా ఉంది. తెలంగాణ ప్రజలందరూ తెలంగాణ ఇచ్చిన పార్టీని,కాంగ్రెస్ పార్టీ ని తెలంగాణలో గెలిపించినం. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే దేశంలో జరుగుతున్న ఎలక్షన్లలో ఇండియా కూటమికి అత్యధిక స్థానాలు గెలిపించాలని, అందులో భాగంగా మన తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలిపించుకోవాలని పేర్కొన్నారు. మన ధ్యేయం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే. అందుకోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని, ప్రతి పోలింగ్ బూత్ లోని ఓట్ల సంఖ్య ప్రకారం అధిక పోలింగ్ శాతం నమోదు అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ది. మన మండల పరిధిలోని ఓటింగ్ శాతం అధికంగా కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి పడేటట్లు చేయవలసిన బాధ్యత మన అందరిది అని తెలిపారు. మన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సూచించిన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజారిటీతో, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి మండల అధ్యక్షులు బొద్దుల జగన్, సత్రం వెంకటేష్, తొట్ల ప్రసాద్, గుంటుకు సునీల్ బండారి శివ, శ్రీ వర్ధన్, జాగిరి రమేష్,బూర్ల నిఖిల్, హరీష్, సాయి, రాజేష్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సరికొత్త కథలతో విజయ్ ప్రయాణం

హైదరాబాద్,మే9అక్షరం న్యూస్

**లైన్‌లో పెట్టిన మరో మూడు సినిమాలు**

సరికొత్త కథలతో ప్రయాణం చేయనున్నారు విజయ్ దేవరకొండ. మొదట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ఆయన సినీ ప్రయాణం గురించి పొరుగు భాషలు సైతం ఆసక్తిని వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త నేపథ్యాల్ని, కొత్త రకమైన పాత్రల్ని స్పృశిస్తూ సినిమాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకోనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. దీంతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో... రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా ఓ సినిమా చేయనున్నారు. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయన్నట్లు తెలుపుతూ 5 భాషల్లో పోస్టర్‌ను విడుదల చేశారు. రూరల్ యాక్షన్ డ్రామాగా ఇది తెరకెక్కనుంది. 'టాక్సీవాలా' , 'శ్యామ్ సింగరాయ్'తో మెప్పించిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ ఓ సినిమా నిర్మిస్తోంది. ÷ఎఆ14 వర్కింగ్ టైటిల్‌తో ఓ వీరుడి విగ్రహం ఉన్న పోస్టర్‌ను పంచుకుంటూ ఈ సినిమాను వెల్లడించారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా అర్థమవుతోంది.



# 31న విడుదల కానున్న భజే వాయువేగం

హైదరాబాద్,మే9అక్షరం న్యూస్


యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు.




## 150 కోట్ల కలెక్షన్లు చేసిన ఆవేశం

హైదరాబాద్,మే9అక్షరం న్యూస్

ఈ ఏడాది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినీ ఇండస్ట్రీ ఏదైనా ఉంది అంటే మలయాళం మూవీ ఇండస్ట్రీ అని చెప్పక తప్పదు. జనవరిలో భ్రమయుగంతో బ్లాక్ బస్టర్ అందుకున్న మాలీవుడ్ ఆ తర్వాత 'మంజుమ్మల్ బాయ్స్', 'ప్రేమలు', 'దిగోట్‌లైఫ్' సినిమాలతో ఇండస్ట్రీ హిట్‌లను అందుకుంది. అయితే ఈ సినిమాల అనంతరం వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మరో చిత్రం 'ఆవేశం'. పుష్ప నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదలై ఇప్పటివరకు దాదాపు




రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. గ్యాంగ్‌స్టర్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహించారు. అయితే థియేటర్‌లో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

## విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి




హైదరాబాద్,మే9అక్షరం న్యూస్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔఁరజీ ÷ూఠఁబిబా), అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక



హైదరాబాద్,మే9అక్షరం న్యూస్

స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అద్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సాయిపల్లవి బర్త్‌డే..విషెస్ చెప్పిన తండేల్ టీమ్



సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609